## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:93 | బుధవారం అక్టోబరు 29 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





## కాకినాడకు 150 కి.మీ దూరంలో
# మొంథా తీవ్ర తుపాను..
## రాత్రికి తీరం దాటే అవకాశం



అమరావతి: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మొంథా తీవ్ర తుపాను ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మొంథా తీవ్ర తుపాను ప్రస్తుతం విశాఖకు దక్షిణంగా 250 కి.మీ, కాకినాడకు ఆగ్నేయంగా 150 కి.మీ, మచిలీపట్నానికి దక్షిణ ఆగ్నేయంగా 70 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన 6 గంటల్లో 15 కి.మీ వేగంతో కదులుతున్నట్టు వాతావరణశాఖ తెలిపింది. ఇది ఉత్తర వాయవ్యంగా కదిలి.. ఇవాళ రాత్రికి కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముంది.



తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతి భారీ వర్షాలు కురుస్తాయని, కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

ఉభయ గోదావరి జిల్లాల్లో గాలుల తీవ్రత మొదలైంది. కాకినాడ తీరంలో ఇప్పటికే సముద్ర కెరటాలు ఎగసిపడుతున్నాయి. కాకినాడ, యానాం తీర ప్రాంతాలకు ఉప్పెన ముప్పు ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

యానాంలోని కనకలపేట, గెస్ట్‌హౌస్, పాత కోర్టు భవనం, ఎస్ఆర్‌కే కళాశాల వద్ద చెట్లు నేలకూలాయి. నేలకూలిన చెట్లను ఎప్పటికప్పుడు సహాయ సిబ్బంది తొలగిస్తున్నారు. అగ్నిమాపక, విద్యుత్, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.




## లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే



### కూటమి నేతలకు చంద్రబాబు ఆదేశం
### మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష

మొంథా తుపాను నేపథ్యంలో సీఎం చంద్రబాబు కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను దృష్ట్యా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలంతా అందుబాటులో ఉండాలన్నారు. కూటమి కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉంది. రియల్ టైమ్‌లోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నాం. పంట నష్ట నివారణ చర్యలను అధికారులకు తెలియజేశాం. పేజి 2లో

# తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

### 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు
### చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష



తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేం దుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు.

పేజి 2లో

## మావోయిస్టులకు
# భారీ దెబ్బ



- పలువురు అగ్రనేతల లొంగుబాటు
- డిజిపి శిశధర్ ఎదుట లొంగిపోయిన నేతలు
- పుల్లూరి ప్రసాద్ రావు, బండిప్రకాశ్‌లో లొంగుబాటు
- లొంగిన వారిని పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్న డిజిపి

2లో

### తెలుగు రాష్ట్రాల్లో వార్ రూమ్‌లు ఏర్పాటు చేయండి: కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్



దిల్లీ: 'మొంథా' తీవ్ర తుపాను నేపథ్యంలో సత్వర నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా ఒడిశా, తెలుగురాష్ట్రాల్లో డివిజనల్ వార్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలను రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశించారు. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు డివిజన్లలో అవసరమైన సామగ్రి, యంత్రాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# పత్తిరైతులకు శుభవార్త






రాష్ట్రంలో పత్తి రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. బుధవారం నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర రూ. 8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు నేటి నుంచి ప్రారంభించాలని పేజి 2లో

### హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణకు
# కేసీఆర్ నివాళులు



హైదరాబాద్: మాజీ మంత్రి హరీశ్‌రావు తండ్రి, తన బావ తన్నీరు సత్యనారాయణ పార్థివదేహం వద్ద భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నివాళులర్పించారు. అనంతరం తన సోదరి లక్ష్మి, హరీశ్‌రావును ఆయన ఓదార్చారు. హరీశ్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం ఉదయం కన్నుమూశారు. హైదరాబాద్‌లోని క్రిన్స్‌విల్లాస్‌లో ఆయన పార్థివదేహాన్ని ఉంచారు. కేసీఆర్ అక్కడికి వెళ్లి నివాళులర్పించారు.

జనసముద్రం న్యూస్ — ప్రతి అక్షరం జనం కోసం

బుధవారం అక్టోబరు 29 2025

## మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.28)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన పూర్వ విద్యార్థి,విద్యార్థులు ఘట్కేసర్ అభివృద్ధి ప్రదాత మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరాలను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకులు ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యేలకు మంగళవారం రోజున 179 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

## సవన్న సీడ్స్ కంపెనీ వారి ప్రగతిశీల రైతుల సమావేశం



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28**
నాగర్కర్నూల్ జిల్లా, కల్వకుర్తి మండలం, జీడిపల్లి గ్రామం లో సవన్నా సీడ్స్ కంపెనీ వారి ప్రగతిశీల రైతుల సమావేశం జరిగింది.
ఈ సమావేశంలో ముఖ్య అతిథులు గా డెవలప్మెంట్ మేనేజర్ దేవేందర్ రాణా, రీజినల్ మేనేజర్ జి శ్రీనివాస్, టెరిటరీ మేనేజర్ పత్తి ఆదిత్య కల్వకుర్తి ఎస్ డి ఏ రమేష్ నాయక్ పాలుగొని సవా 7501 స్మార్ట్ రైస్(హైబ్రిడ్) వరి దొడ్డు రకం వల్ల కలిగే ప్రయోజనాలను మరియు అధిక దిగుబడి పొందడానికి గల విధి విధానాలు క్లుప్తం గా వివరించారు. ఈ కార్యక్రమంలో లో రైతులు చాలా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## తీరం దిశగా దూసుకొస్తున్న మొంథా.. సీఎం చంద్రబాబు సమీక్ష




అమరావతి: మొంథా తీవ్ర తుపాను తీరం వైపు దూసుకొస్తున్న తరుణంలో దీని ప్రభావంపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కోస్తాంధ్ర జిల్లాలపై దీని ప్రభావం ఇప్పటికే ప్రారంభమైందని అధికారులు సీఎంకు వివరించారు. కాకినాడ, మచిలీపట్నం, విశాఖ తదితర తీర ప్రాంతాల్లో వర్షాలు, గాలుల తీవ్రత ఉందని చెప్పారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. గతంలో వచ్చిన తుపానుల నష్టాన్ని బేరీజు వేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తీరం దాటే కాకినాడ, పరిసర ప్రాంతాలకు రెస్క్యూ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశాలు జారీ చేశారు. గాలులు, వర్ష తీవ్రతను ముందుగానే అంచనావేసి అందుకు తగ్గట్లుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లను పూర్తిస్థాయిలో అప్రమత్తం చేసినట్లు సీఎస్ విజయానంద్ సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అనిత, నారాయణ, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే



మొదటి పేజీ తరువాయి
ఆకస్మిక వరదల దృష్ట్యా ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ సిబ్బందిని మోహరించాం అని సీఎం తెలిపారు. మొంథా తుపాన్ రాష్ట్రాన్ని గడగడాలాడిస్తోంది. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాన్ కారణంగా రెండ్రోజులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని నేతలకు సీఎం పిలుపునిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మొంథా తుపాన్ రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోందని తెలియజేశారు. ఈ రోజు రాత్రికి సివియర్ సైక్లోన్‌గా మారి మచిలీపట్నం - కళింగపట్నం మధ్య తీరం దాటుతుందని తెలిపారు. తుపాన్ ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఎన్డీయే శ్రేణులు నేడు, రేపు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచనలు చేశారు. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటలను మునకనుంచి కాపాడేందుకు ఏం చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశామని.. ప్రాణ నష్టాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఆస్తి నష్ట నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్డీయే కార్యకర్తలు స్వచ్ఛంధ సేవకులుగా ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. సంక్షోభ సమయాల్లో ప్రజల చెంతనే ఉండాలన్నారు. తుపాను సహయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగానికి ఎన్డీఏ పార్టీల యంత్రాంగం సహకరించాలని కోరారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణిలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తిత్లీ, హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు కూడా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. విపత్తులు వచ్చినప్పుడు సమర్థవంతంగా వ్యవహరిస్తారనే నమ్మకం ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. చెట్లు, స్తంభాలు వంటివి కూలినా యుద్ధ ప్రాతిపదిన తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను వెనక్కి రప్పించామని.. వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా కేడర్ నుంచి లీడర్ వరకు ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. కూటమిని ఆదరించిన ప్రజలకు తోడుగా ఉండాలని వెల్లడించారు. దాదాపు 39 నియోజకవర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## పత్తిరైతులకు శుభవార్త

మొదటి పేజీ తరువాయి
వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు.ఈ సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు అయింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు ప్రక్రియను సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ వివరాలను సీఎం యాప్‌లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆ తర్వాత 'కపాస్ కిసాన్' యాప్‌లో అదే వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. స్లాట్ ప్రకారం సీసీఐ నిర్దేశిరచిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి కొనుగోలు కేంద్రాల ద్వారా మాత్రమే పత్తిని అమ్ముకోవాలని మంత్రి కోరారు. ఇందు కోసం జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులు దిగువ స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ వీఏఏలు రైతులకు పూర్తి సహకారం అందించేలా పర్యవేక్షించాలన్నారు. పత్తి కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇంతకంటే పెద్ద ఉపద్రవాలను పక్కా ముందస్తు ప్రణాళికతో, పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతంగా అధిగమించగలిగామన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలను, అధికారులను, కింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. తుపాను కారణంగా రైతులు నష్టపోతే.. పూర్తిగా ఆదుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

## తీరం దిశగా దూసుకొస్తున్న మొంథా.. సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి: మొంథా తీవ్ర తుపాను తీరం వైపు దూసుకొస్తున్న తరుణంలో దీని ప్రభావంపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కోస్తాంధ్ర జిల్లాలపై దీని ప్రభావం ఇప్పటికే ప్రారంభమైందని అధికారులు సీఎంకు వివరించారు. కాకినాడ, మచిలీపట్నం, విశాఖ తదితర తీర ప్రాంతాల్లో వర్షాలు, గాలుల తీవ్రత ఉందని చెప్పారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. గతంలో వచ్చిన తుపానుల నష్టాన్ని బేరీజు వేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తీరం దాటే కాకినాడ, పరిసర ప్రాంతాలకు రెస్క్యూ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశాలు జారీ చేశారు. గాలులు, వర్ష తీవ్రతను ముందుగానే అంచనావేసి అందుకు తగ్గట్లుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లను పూర్తిస్థాయిలో అప్రమత్తం చేసినట్లు సీఎస్ విజయానంద్ సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అనిత, నారాయణ, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

మొదటి పేజీ తరువాయి
సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

## మావోయిస్టులకు భారీ దెబ్బ

మొదటి పేజీ తరువాయి
మావోయిస్టులకు మరో దెబ్బతగిలింది. పలువురు అగ్రనేతలు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపునిచ్చిన క్రమంలో రాష్ట్ర సర్కార్ పిలుపు మేరకు మావోయిస్టులు అజ్ఞాతం వీడారు. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంగళవారం మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న , చంద్రన్నా, మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబెర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షలు రివార్డు ఉంది. బండి ప్రకాష్ అలియాస్ ప్రభాతలపై రూ.20 లక్షలు రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటి వరకు 427మంది లొంగిపోయారు. అందులో 8 మంది స్టేట్ కమిటీ, 2 సెంట్రల్ కమిటీ మెంబెర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్ట్రాల్లో ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మెంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ ప్రకాశ్‌తో కలిసి మరో కీలక నేత పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు. మావోయిస్టుల లొంగుబాటు వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. 1980లో పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారు. 1981లో పీపుల్స్‌వార్‌లో చేరి.. 1983లో కమాండర్ అయ్యారు. 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడయ్యారు. 17 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. మావోయిస్టు మరో నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్.. 45 ఏళ్లు వివిధ స్థాయిల్లో పనిచేశారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడ య్యారు. నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బండ ప్రకాశ్‌పై ఉన్న రూ.20లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. తెలంగాణకు చెందిన ఇంకా 64 మంది మావోయిస్టులు కొనసాగుతున్నారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కరెక్ట్ కాదు. అవసరమైతే.. వారికి రక్షణ కల్పిస్తాం అని డీజీపీ తెలిపారు. మావోయిస్టులు చంద్రన్నా, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పిలుపు మేరకు అజ్ఞాతం నుంచి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. పుల్లూరి ప్రసాద్ రావ్ అ చంద్రన్నది పెద్దపల్లి మండలమని తెలపారు. చంద్రన్న15 ఏళ్ల కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారని గుర్తుచేశారు. మొదట రాడికల్ స్టూడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని వెల్లడించారు. 1980లో కిషన్‌జీకి కొరియర్‌గా చేశారని గుర్తుచేశారు. 2008లోనే కేంద్ర కమిటీ మెంబర్‌గా చంద్రన్న ఉన్నారని తెలిపారు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీగా ఉన్నారని వివరించారు. అక్టోబరు 21వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతిలో కలిశారని చెప్పుకొచ్చారు. చంద్రన్న ఆరోగ్యం కూడా సహకరించకాపోవడంతో అజ్ఞాతం వీడారని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చిందని లొంగిపోయిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న తెలిపారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తాను జనజీవన స్రవంతిలో కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టు భావజాలానికి తానెప్పుడూ కూడా విజ్ఞుడేనని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో వచ్చిన విభేదాలు, చీలికల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నక్సలైట్లు తమ సోదరులని.. లొంగిపోవాలని సీఎం పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు తాము ప్రజలతో కలిసి పని చేయాలని భావించామని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు సరెండర్ అయ్యామని పుల్లూరి ప్రసాద్ రావు స్పష్టం చేశారు.

## రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేసిన భారత రిఫైనరీలు..!




ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు విషయంలో రష్యా తీరుపై ఆగ్రహంగా ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఆ దేశ చమురు సంస్థలపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోలుకు భారత రిఫైనరీలు కొత్త ఆర్డర్లు ఇవ్వడం లేదు. తాత్కాలికంగా చమురు కొనుగోలును నిలిపివేశాయి. ఆంక్షలపై మరింత స్పష్టత కోసం వేచిచూసే వైఖరిని అనుసరిస్తున్నాయి. స్పాట్ మార్కెట్ల నుంచి కొనుగోళ్లతో ఆ లోటును భర్తీ చేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని రిఫైనరీలకు చెందిన కీలక వ్యక్తులు మంగళవారం వెల్లడించినట్లు ఎకనామిక్ టైమ్స్ కథనం పేర్కొంది.
రష్యా సంస్థలైన రాస్‌నెఫ్ట్, లుకాయిల్‌తో పాటు వాటి అనుబంధ సంస్థల నుంచి అమెరికా కంపెనీలు, వ్యక్తులు చమురు కొనకుండా అక్టోబరు 22న అగ్రరాజ్యం నిషేధం విధించింది. అమెరికాయేతర సంస్థలు కొనుగోలు చేసినా, పెనాల్టీ ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపింది. ఈ రెండు సంస్థలతో కొనసాగుతున్న లావాదేవీలను నవంబర్ 21 నాటికి ముగించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం భారత ముడి చమురు దిగుమతుల్లో మూడో వంతు రష్యా నుంచే వస్తోంది. 2025లో ఇప్పటివరకు సగటున రోజుకు 1.7 మిలియన్ బారెళ్ల (ఎంపీడీ) చమురును మనం దిగుమతి చేసుకున్నాం. ఇందులో 1.2 ఎంపీడీ ఆ రెండు సంస్థల నుంచే వచ్చింది.
ఇందులో ఎక్కువ భాగాన్ని రిలయన్స్, నయారా వంటి ప్రైవేటు సంస్థలే కొనుగోలు చేశాయి. పాశ్చాత్య దేశాల నుంచి ఆంక్షలు పెరగడంతో, ముడిచమురు కొనుగోలు కోసం మన కంపెనీలు పశ్చిమాసియా వైపు దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలపై రిలయన్స్ ఇండస్ట్రీస్ స్పందించిన సంగతి తెలిసిందే. రిఫైనరీ ఉత్పత్తుల దిగుమతులపై ఈయూ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకుంటామని తెలిపింది. అమెరికా, బ్రిటన్, ఈయూ ప్రకటించిన ఆంక్షల ప్రభావాన్ని అంచనా వేస్తున్నామని పేర్కొంది. ఆంక్షల అమలు, నియంత్రణ చట్టాలకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే.. అమెరికాకు సహకరిస్తామన్న సంకేతాలను అందించేందుకు భారత రిఫైనరీలు అమెరికా కంపెనీల నుంచి చమురు బుకింగ్ పెంచుకున్నట్లు వాణిజ్య, ప్రభుత్వ వర్గాల సమాచారం.

# అవినీతిని నిరోధించడంలో ఉద్యోగులతో పాటు ప్రజలకు అవగాహన కల్పించండి:

- **మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**

మేడ్చల్ జనసముద్రం న్యూస్
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విజిలెన్స్ ఇంకా ఎన్ఫోర్స్ మెంట్ పై ఉద్యోగులకే కాకుండా ప్రజలకు అవగాహన కల్పించి అవినీతిని నిరోధించడంలో అందరు భాగస్వాములు కావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హైదరాబాద్ రూరల్ యూనిట్ రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి పి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్త ,విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అవగాహన వారోత్సవాల ద్వారా ఉద్యోగులలో, ప్రజలలో పూర్తి అవగాహన కల్పించి అవినీతి, అక్రమాలను నిరోధించాలని అన్నారు. ప్రభుత్వ మార్గనిర్దేశాల మేరకు విజిలెన్స్ ద్వారా ప్రభుత్వానికి రావలసిన అన్ని రకాల ఆదాయాలకు గండి పడకుండా చూడడం, ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అనవసర ఖర్చు అవినీతి జరగకుండ, ప్రభుత్వ వనరులను సహజ వనరులను దుర్వినియోగం కాకుండా కాపాడడం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ అన్నారు. విజలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా



తమ తమ శాఖలలో క్రింది స్థాయి వరకు ఎక్కడ అవినీతి జరుగకుండా తమ విధులలో పారదర్శకత, జవాబుదారీతనం తో విధులు నిర్వహించాలని సూచించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా డివిజన్, మండల మున్సిపల్ స్థాయిలో వారోత్సవాలు నిర్వహించాలని ఇందులో భాగంగా పాఠశాలలో క్విజ్ వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని విభాగాలు కూడా ఈ కార్యకలాపాలను చేపట్టి ఫోటోలు పంపాలన్నారు.ప్రతి శాఖ నుండి ప్రజలకు ఏఏ సేవలు అందిస్తారనే అంశాలను ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అడిగిన సమాచారాన్ని ఏలాంటి సమస్యలు లేకుండా అందించాలన్నారు. విధి నిర్వహణలో ఏలాంటి వత్తిళ్లకు గురికాకుండా నిజాయితీగా సేవలందించాలన్నారు. రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా



పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అవినీతిరహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రభుత్వ అధికారులందరూ సహకరించాలన్నారు. ప్రభుత్వ నిధులు దారి మళ్లకుండా, అనవసరపు నిర్మాణాలు ఖర్చులు జరుగకుండా, అవినీతిని నిరోధించడంమే విజిలెన్స్ ప్రధాన లక్షమని అన్నారు. విజిలెన్స్ డిపార్ట్ మెంట్ కు ప్రతి డిపార్ట్ మెంట్ సహాయ సహకారాలు అందించాలన్నారు. అన్ని శాఖలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తూ అవినీతిరహిత సమాజానికి తోడ్పడాలన్నారు. విజిలెన్స్ శాఖ వారు ప్రారంభించిన టోల్ ఫ్రీ నెం.14432 ను ప్రజలందరు వినియోగిచుకొని అవినీతి సమాచారాన్ని అందించాలని కోరారు. అనంతరం కలెక్టర్ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు పోస్టర్ ను విడుదల చేసి, సిబ్బందితో విజిలెన్స్ పరిపాలన ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, విజిలెన్స్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ ప్రజలఆరోగ్య రక్షణే బిజెపి పార్టీ లక్ష్యం..

- **విచ్చలవిడిగా తిరుగుతున్న జిహెచ్ఎంసి చెత్త లారీలు.**

**అధికారులు పట్టించుకోకపోతే, టెట్ వేసుకుని కూర్చుంటామని బిజెపి నాయకుల హెచ్చరిక..**

మేడ్చల్ , జనసముద్రం న్యూస్
జవహార్ నగర్ బిజెపి పశ్చిమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్ నియోజకవర్గం, జవహార్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సైదయ్య, ట్రాఫిక్ సీఐ డి. శివశంకర్ ని కలిసి జవహార్ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్ చెత్త లారీల పైన ఫిర్యాదు చేయడం జరిగిందని బిజెపి నాయకుడు రంగుల శంకర్ తెలిపారు. సదరు విషయంపై సానుకూలంగా స్పందించిన పోలీసు అధికారులు జోహార్ నగర్ ప్రజల సమస్య దృష్టిలో ఉంచుకుని మంగళవారం నుండి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బాలాజీ నగర్ ప్రధాన రహదారి గుండా చెత్త లారీలు రాకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేసినట్టు అన్నారు.







ప్రజల జీవితాలతో చెలగాటం ఆడాలని చూస్తే జిహెచ్ఎంసి చెత్త లారీల విషయంలో త్వరలోనే జవహార్ నగర్ కమాన్ దగ్గర టెంట్ వేసుకొని కూర్చుంటామని బిజెపి నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో జవహార్ నగర్ లో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు మరాఠి బాబు, బీజేవైఎం మాజీ అధ్యక్షులు రామ్ నాయక్, బిజెపి ప్రధాన కార్యదర్శి వేపుల సన్నీ, గిరిజన మోర్చా అధ్యక్షులు రాజు నాయక్, బిజెపి కార్యవర్గ సభ్యులు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళారులని నమ్మి రైతులు మోసపోవదు: రేఖ బాబురావు

- **రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి ..**
- **ధాన్యం కోనుగోలు కేంద్రాలని ప్రారంభించినమార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు**

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:
రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు కోరారు. మంగళవారం బోనగిరి మున్సిపల్ బొమ్మయిపల్లి లో మెప్మా ( మెప్మా )ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలని బోనగిరి ఎమ్మార్వో



అంజి రెడ్డి మున్సిపల్ కమిషనర్రామ లింగం గార్లతో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందన్నారు. గ్రేడ్- ఏ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2389, గ్రేడ్-బీ రకానికి రూ.2319 మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇప్పటికే అధికారులకు సూచించినట్లు ఆమె తెలిపారు.
రైతుల ధాన్యం వర్షానికి తడవకుండా భోనగిరి వవ్వసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు కావలసిన టార్పాలిన్ కవర్లు,ప్రతి కొనుగోలు కేంద్రాలకు సరపర
చేసామన్నారు.ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టివెంకటేశ్వర్ల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షలు కూరవెంకటేష్ మార్కెట్ కమిటీడైరెక్టర్లుశ్రీనివాస్ చిన్నంశ్రీనివాస్,తాడరి నరసింహ,రంగ కృష్ణ మాజీ కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు బర్రె నరేష్, నలగొండ ప్రభాకర్,గుమ్మిడెల్లి రమేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అమరవీరుల సంస్కరణ వార్షికోత్సవాలు. రూలర్ పోలీస్ సిబ్బంది స్కూల్, కాలేజీ విద్యార్థుల మినీ మారతాన్ ర్యాలీ...





జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఈరోజు ఉదయం భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు సిబ్బందితో పాటు స్థానిక స్కూల్, కాలేజీ విద్యార్థుల ఆధ్వర్యంలో మినీ మారతాన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పోలీసు సేవల పట్ల అవగాహన కల్పించడం, దేశానికి ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఎస్హెచ్ఓ అనిల్ కుమార్ ఎస్సైలు ఏ ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, దేశభక్తి నినాదాలతో మారతాన్ నిర్వహించడం జరిగింది.

# సూర్యాపేట డిసిసి ప్రెసిడెంట్ లంబాడీలకు ఇవ్వాలి

- **డాక్టర్ బి కృష్ణా నాయక్ హైకోర్టు అడ్వకేట్**

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి
డిసిసి ప్రెసిడెంట్ పదవిని లంబాడీలకు కేటాయించాలని హైకోర్టు అడ్వకేట్ సామాజిక తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ భూక్య కృష్ణ నాయక్ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలైన హుజూర్నగర్, కోదాడ సూర్యాపేట, తుంగతుర్తిలలో సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీ ఆయన లంబాడీలకు కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ గుర్తించి డిసిసి పదవిని ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలకు తెలియజేశారు. సూర్యాపేట జిల్లాలో లంబాడీలు ఓటు బ్యాంకు గా మాత్రమే ఉన్నారని ముఖ్యమైన పదవులలో లంబాడీలకు మొండి చేయి చూపిస్తున్నారని, డిసిసి పదవి లంబాడీలకు ఇచ్చి తగిన



ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. స్థానిక హుజూర్నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఈ విషయంలో చొరవ తీసుకొని లంబాడీలకు డిసిసి పదవి ఇచ్చే విధంగా డి సి సి ఎన్నిక కమిటీ పరిశీలకులకు సూచించాలని తెలియజేశారు. ఉత్తంకుమార్ రెడ్డి గారి ప్రతి ఎన్నికల్లోను హుజూర్నగర్ ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సూర్యాపేట జిల్లా లంబాడీలు అత్యధిక ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని కృష్ణ నాయక్ గుర్తు చేశారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారు ఎన్నిసార్లు పోటీ చేసిన ఈ ప్రాంత ప్రజలు తిరుగులేని మెజార్టీని కట్టబెట్టారని దానికి ప్రతిఫలంగా మంత్రి ఉత్తమ్ లంబాడీలకు డిసిసి పదవిని అదేవిధంగా హుజూర్నగర్ నుంచి లంబాడీలకు మంత్రి పదవిని ఇవ్వాలని కోరారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో సుమారు 40 వేలకు పైచిలుకు ఓట్లు కలిగినటువంటి లంబాడీలకు ST రిజర్వ్ చేయాలని 2026 డిలిమిటేషన్ కమిటీకి మంత్రి ఉత్తమ్ సిఫారసును పంపాలని కోరారు. హుజూర్నగర్ ప్రాంత ప్రజల ఓట్లతో దశాబ్దాలుగా అనేక రకాల పదవులు అనుభవించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారు వారి యొక్క చిత్తశుద్ధిని లంబాడీలపై వారికున్న ప్రేమను నిరూపించుకునే సమయం ఆసన్నమైందని కృష్ణ నాయక్ సూచించారు.

# కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 28
కరీంనగర్ జిల్లా నుస్తులపూర్ స్టేజ్ వద్ద సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.రోడ్డు దాటుతున్న సమయంలో రెండు బైకులు ఢీకొని వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి...
ప్రమాద తీవ్రతతో రెండు బైకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి.రెండు బైకులు కూడా అధిక వేగంతో ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఒక బైక్ రోడ్డు దాటుతుండగా, మరొకటి ఎదురుగా వస్తూ బలంగా ఢీకొట్టింది. దీంతో రెండు బైక్ ల వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా...వెంటనే స్థానికులు వారిని అంబులెన్స్ సహాయంతో సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, పరిస్థితిని పరిశీలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బిమర్యాదపూర్వకంగా డీజీపీని కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్
అక్టోబర్ 29
మల్కాజిగిరి తెలంగాణ రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపి బి. శివధర్ రెడ్డి ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే**

2025 జూలై 15న అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో చోటుచేసుకున్న ప్రోటోకాల్ ఉల్లంఘన వివాదం, శాంతి భద్రతా చర్యల పురోగతి,మరియు



కౌకూర్ ఫార్చ్యూన్ ఎంక్లేవ్ కాలనీ వాసులపై నమోదైన కేసు పునఃపరిశీలన వంటి అంశాలను డిజిపి తో వివరంగా చర్చించారు.ఎమ్మెల్యే ప్రజలపై అనవసరమైన కేసులు నమోదు చేయకుండా, న్యాయబద్ధంగా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై పోలీసు డిజిపి బి. శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల రాము యాదవ్, జె ఎ సి వెంకన్న మరియు కాలనీ వాసులు గౌతమ్ రాయ్ భుజంగరావు, సత్య, వినోద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండె ఆపరేషన్ కోసం రక్తదానం చేసి ఆదుకున్న న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి.

**ఓ నెగటివ్ రక్తాన్ని 67 సార్లు దానం చేసిన బేతి మహేందర్ రెడ్డి.**





జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 28
ప్రమాదకర పరిస్థితిల్లో అత్యంత అరుదైన “ఓ నెగటివ్” రక్తాన్ని గత 31 ఏళ్లుగా దానం చేస్తున్నానని, ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడడంతో పాటు నేటివరకు 67 సార్లు రక్తదానంతో పాటు ప్లేట్ లెట్స్, ప్లాస్మా దానం చేయడం జరిగిందని బీజేపీ నేత, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన గుర్రం ఆగయ్య (70 ఏళ్ళు) అనే వ్యక్తి కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ దవాఖానలో తీవ్రమైన గుండె నొప్పితో భాదపడుతూ చికిత్స నిమిత్తం అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించడంతో పేషెంట్ కు ఓ నెగటివ్ రక్తం అత్యవసరం కాగా నగరంలోని ఒక ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ ద్వారా పేషెంట్ బంధువులు బేతి మహేందర్ రెడ్డి ని ఫోన్ ద్వారా సంప్రదించగా వెంటనే వెళ్లి ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేసి ప్రాణాలు కాపాడడం జరిగిందని మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ రక్తదానం చేయడం ద్వారా నేటివరకు 67 సార్లు ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేయడం జరిగిందని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా రోగి ప్రాణాలు కాపాడడంతో పాటు వారి కుటుంబాన్ని కూడా రక్షించినవారమవుతామని, అలాగే రక్తదానం చేయడం ద్వారా మనకు కొత్త రక్తం రావడమే కాకుండా ఆరోగ్యంగా ఉంటామని, అందుకే ఎలాంటి భయాలు లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి కోరారు. రక్తదానం చేసిన బేతి మహేందర్ రెడ్డిని బీజేపీ శ్రేణులు, న్యాయవాదులు, 40వ డివిజన్ వాస్తవ్యులు, శ్రేయోభిలాషులు అభినందించారని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు.

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రెస్ మీట్:

**జగిత్యాల అక్టోబర్ 28**
**జన సముద్రం జిల్లా ప్రతినిధి**

జగిత్యాల మున్సిపాలిటికి అత్యధికంగా రూ. 62.50 కోట్ల నిధుల 2023లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నిలిచిపోయిన డబుల్ బెడ్ రూం ఇండ్ల అభివృద్ధి పనుల కోసం వినతి పత్రం అందజేశాను.అదే రోజు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జూన్ చివరి వారంలో రూ. 32 కోట్ల నిధులు మంజూరు కావడంతో కరెంట్, డ్రైనేజీ వివిధ అభివృద్ధి పనులు చేపట్టాం.అమృత్ స్కీమ్ లో మంచి నీటి సరఫరా కార్యక్రమం చేపట్టాం,నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ జగిత్యాల లో విలీనం చేశాం.గతంలో నేడు నిరంతరం జగిత్యాల అభివృద్ధి కి ప్రతిపాదనలు పంపిస్తున్నాం.దీపావళి సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి అభివృద్ధికి నిధులు కోరాము.రూ. 62 కోట్ల పైన నిధులు మంజూరు చేశారు. 8 ప్యాకేజీ లలో ప్రతిపాదనలు పంపాలని కోరడం జరిగింది. అర్బన్ హౌసింగ్ కాలనీ కోసం రూ. 20 కోట్లు నిధులకు ప్రపోజల్స్ పంపడం జరిగింది..జగిత్యాల పట్టణానికి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక నిధులు మంజూరు చేయటం ఆనంద దాయకం.జగిత్యాల పట్టణం జిల్లా కు గుండెకాయ వంటిది. ముఖ్యమంత్రి కి జిల్లా ప్రజల పక్షాన



ధన్యవాదాలు తెలిపారు..కుదింపుకు గురైన జగిత్యాల విస్తీర్ణం పెరిగేలా ధరూర్, తిప్పన్నపెట్, లింగం పెట్, హస్నాబాద్ మోతే, టిఆర్ నగర్, నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనిల్లోని శివారు ప్రాంతాలను సర్వే నంబర్ లను కలపడం వల్ల ప్రభుత్వ స్థలం కూడా పెరిగింది.రైతులకు నష్టం కాకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించి, భవిష్యత్ తరాలకు అనుగుణంగా విస్తరిస్తాంవచ్చే ఎన్నికల కోసం కాదు వచ్చే తరం గురించి పని చేయాలి...డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ వచ్చిన తర్వాత ఇబ్బందులు ఉంటే తెలపాలి...డ్రాఫ్ట్ ఒకే అయితే మాస్టర్ ప్లాన్ అమలు చేయడం జరుగుతుంది.యావర్ రోడ్డు విస్తరణ కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంది. విస్తరణకు తన వంతుగా కృషి చేస్తా అన్నారు.జగిత్యాల పట్టణ అభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యం సహకారం ఉండాలి...జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా..అసాధ్యం అనుకున్న పనులకు ప్రజలు అధికారులు మంత్రులు ముఖ్య మంత్రి సహకారం తో సాధ్యం చేయటం జరిగింది..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లతో కలిసి జగిత్యాల అభివృద్ధి..జిల్లా కేంద్రం గా మూడు జాతీయ రహదారులు మంజూరు అయ్యాయి. పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. రోళ్లవాగు కూడా చివరి దశలో ఉంది. డ్రైనేజీ రోడ్లు కరెంట్ వసతుల కల్పన కు అత్యంత ప్రాధాన్యత..రూ. 140 కోట్ల తో జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాదిలోగా పూర్తి అవుతాయి. ప్రభుత్వ స్థలాలు ఎవరూ అక్రమించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు పొంగులేటి, అడ్లూరి లక్ష్మణ్ కు ప్రత్యేక ధన్యావాదాలు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ నాయకులు బాలే శంకర్, డిష్ జగన్, కుసరి అనిల్, చెట్పల్లి సుధాకర్. గుర్రం రాము, చందా పృథ్వీ, పిట్ట ధర్మరాజు, జంబర్తి రాజ్ కుమార్, శ్రీనివాస్, అహమ్మద్, పెద్దింటి రాజు ఆరుముల్ల పవన్, ప్రబాత్ సింగ్ ఠాగూర్, పోతునుక మహేష్, రంగు మహేష్, యంఏ ఆరిఫ్, ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 1న జరిగే దళిత ఆత్మగౌరవ ప్రదర్శనను విజయవంతం చేయండి

- **మా ఆత్మగౌరవం పై దాడిచేస్తే ఎవరినైనా వ్యతిరేకిస్తాము**
- **మాదిగల కోసమే కాదు మానవ హక్కుల కోసం పనిచేసేది ఎమ్మార్పీఎస్**
- **దేశంలోని ప్రజలు,ప్రపంచంలో దళితులు హైదరాబాద్ వైపు చూసే విధంగా నవంబర్ 1న నిరసన ప్రదర్శన**
- **మల్కాజిగిరి నేరేడ్మెట్ విలేకరుల సమావేశంలో**
- **పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి వ్యవస్థాపక అధ్యక్షులు**

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29**

సుప్రీం కోర్ట్ జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ నవంబర్ 1వ తేదీనాడు హైదరాబాద్ లో జరగబోయే దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన విజయవంతం చేయాలని కోరుతూ మల్కాజిగిరి నియోజకవర్గం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత న్యాయమూర్తి జస్టిస్ గావాయి పై దాడి జరిగినప్పుడు సుప్రీంకోర్టు దీన్ని సుమోటోగా ఎందుకు తీసుకోలేదని పోలీసులు ఎందుకు సుమోటో కేసు నమోదు చేయలేదని




ప్రశ్నించారు.దాడిని ఖండించిన రాజకీయ పక్షాలు, నాయకులు దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఎందుకు డిమాండ్ చేయడం లేదన్నారు.ఇలాంటి రాజకీయాలను మేము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పై నేషనల్ హెరాల్డ్ కేసులు అయినప్పుడు దేశవ్యాప్తంగా నిరసనలు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ,జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఎందుకు నిరసనలు చేయడం లేదు అని ప్రశ్నించారు.జార?ండ్ లో హైకోర్టు న్యాయమూర్తి పై కేసు విషయంలో హైకోర్టు న్యాయవాది వాదోపవాదాలకు దిగిన సందర్భంలో దురుసుగా మాట్లాడాడని న్యాయవాది పైననే సుమోటోగా కేసును నమోదు చేసిన పోలీసులు దేశఅత్యున్నత న్యాయస్థాన న్యాయమూర్తి పైన బూటుతో దాడి జరిగితే ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడంపై ఏమి చెయ్యాలో సమాజమే చెప్పాలన్నారు.సుప్రీంకోర్టు న్యాయమూర్తి దళితుడు అయినందువలనే ఇంత వివక్ష జరుగుతుందని అత్యున్నత న్యాయస్థానా న్యాయమూర్తి పైనే ఇలాంటి వివక్షత ఉంటే అట్టడుగు వర్గాల ఉన్న దళితులపైన ఎలాంటి పరిస్థితులు ఉంటాయో ఎంతటి అవమానానికి గురి అవుతున్నామో సమాజంలోని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించేవారు చెప్పాలని కోరారు.ఢిల్లీ పోలీసులు,జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు ఎందుకు నమోదు చేయటం లేదని ప్రశ్నించారు.నవంబర్ 1న ప్రపంచంలోని,దేశంలోని దళితులంతా హైదరాబాద్ నగరం వైపు చూసేలా నిరసన ప్రదర్శన ఉంటుందని మాదిగలు దళితుల కోసమే కాకుండా మానవ హక్కుల కోసం పనిచేస్తారని, జరగనున్న నిరసనలో యువత,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని సమాజంలో దళితుల పట్ల దళిత సమాజం పట్ల జరుగుతున్న అవమానాలను నిలదీయాలని కృష్ణమాదిగా పిలుపునిచ్చారు.ఈ దేశంలో ఉండాలంటే రాజ్యాంగాన్ని గౌరవించాల్సిందేనని కరాకంటిగా చెప్పారు.

ఈ సందర్భంగా విలేకరు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ నరేంద్ర మోడీ దాడిని వ్యతిరేకించారని,దాడిని రాజ్యాంగంపై దాడిగా పరిగణించారని,మా ఆత్మగౌరవాన్ని,రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను అవమానిస్తే ఎవరినైనా వ్యతిరేకిస్తాం ఎంతటి ఉద్యమమైన చేస్తామని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు,జిల్లా ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, జాతీయ నాయకులు,ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ,ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్,వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్, బచ్చలకూర స్వామి, సలోమి,రాసమల్ల యాదగిరి, బత్తిని శివ, ముత్తిపాక శ్రీనివాస్ సిలివేరు శీను, బండారి సాయి, కోరిపాక అంజి,మందుల శ్రీధర్,బాల నరసింహ,పరశురాం,కృష్ణ, పిఏ సీను,నర్సింగ్ రావు, ఇస్తారి,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జననేత శీనన్న జన్మదిన వేడుకలు.

**- సీతంపేట శివాలయం లో ప్రత్యేక పూజలు.**
**- 60 కేజీల భారీ కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు.**

**జన సముద్రం న్యూస్, అక్టోబర్ 28, పినపాక .**

తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మంగళవారం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన



వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు భారీ ఎతంంర్తున హాజరయ్యారు. క్రాస్ రోడ్డు నుంచి సీతంపేట శివాలయానికి భారీ బైక్ ర్యాలీగా వెళ్లి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా 60 కేజీల భారీ కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధి ప్రధాత పొంగులేటి శ్రీనన్న నాయకత్వం లో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఉంటుందని, ఆయన అడుగుజాడల్లో నడుస్తామ్మన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి,ఉడుముల రవీందర్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ పోలిశెట్టి హరీష్, మాజీ సర్పంచులు తోలెం కళ్యాణి, కొర్సా కృష్ణంరాజు, వాగబోయిన చందర్ రావు, వంకా నర్సింహారావు, నాయకులు కొమరం రాములు, ఉడుముల రవీందర్ రెడ్డి, సుంకర వెంకటరమణ, కస్తూరి లింగయ్య, మద్దెల సమ్మయ్య, బోడ రమేష్, సాగర్ రెడ్డి, ఆరె నవీన్, కోడెం రామ్ మోహన్, మధు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్పోర్ట్స్ మహోత్సవం

**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, అక్టోబర్ 28:**

ములుగు జిల్లాలోని వెంకటాపురం, వాజేడు మండలాల యువత కోసం యువ భారత్ వరంగల్ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు ఈ నెల 30, 31 తేదీల్లో వెంకటాపురం కాఫేడ్ గ్రౌండ్‌లో జరగనున్నాయి. మాజీ బ్లాక్ కోఆర్డినేటర్ నవీన్ యాదవ్ తెలిపారు. 15 నుంచి 29 ఏళ్ల వయస్సు గల యువకులు, యువతులు పాల్గొనవచ్చని, రిజిస్ట్రేషన్ అక్టోబర్ 28, 29 తేదీల్లో ఫోన్ ద్వారా (95537 82024, 88976 75741) ఉచితంగా చేసుకోవచ్చని పేర్కొన్నారు. విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, అభినందన పత్రాలు అందజేయనున్నారు. పాల్గొనే వారందరికీ పార్టిసిపెంట్ సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. క్రీడా ఈవెంట్లలో పురుషుల




వాలీబాల్, మహిళల టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్ (100 మీటర్ల పరుగు) మరియు బ్యాడ్మింటన్ (సింగిల్స్) పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సలికంటి జానయ్య ఆధ్వర్యంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామివారికి పూజలు ఎరగాని నాగన్న గౌడ్ హాస్పిటల్ నుండి త్వరగా కోలుకోవాలని శ్రీ అభయ ఆంజనేయ స్వామివారిని ప్రార్థించినారు

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29**
**సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం**
**రిపోర్టర్ అలవాల రవి**





పారు బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు హుజూర్నగర్ మండలం గోపాలపురం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ గారు త్వరగా కోలుకోవాలని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అలాగే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం చేసి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ మధ్యకాలంలో నాగన్న గౌడ్ దున్నపోతు దాడిలో గాయపడ్డ కారణంగా వారి ఆరోగ్యం కుదుటపడి త్వరగా కోలుకోవాలని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐఎన్టిఈసి నియోజకవర్గం అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య పారుబాయిల్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య యూనియన్ ప్రధాన కార్యదర్శి మేకపోతుల వీరబాబు గౌడ్ యూనియన్ కోశాధికారి అమరబోయిన ప్రసాద్ గడ్డం నాగరాజు శీలం రాజు ముత్యాల వీరయ్య ఆకుల వెంకటేశ్వర్లు మోదాల సీతారాములు అంజి సోమగాని బాలకృష్ణ

# బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఈ నెల 29న హలో విద్యార్థి చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలి

- **పెండింగ్ లో ఉన్న ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముట్టడి**
- **బిఆర్ఎస్వీ నియోజకవర్గ అద్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 28.నల్గొండ జిల్లా. దేవరకొండ**



**బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఈ నెల 29న**
హలో విద్యార్థి చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలి అని బిఆర్ఎస్వీ నియోజకవర్గ అద్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ కోరారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.పెండింగ్ లో ఉన్న ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఒక వైపు గురుకుల పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తు మరొ వైపు ఎస్ సీ, ఎస్ టి, బీసీ.పేద విద్యార్థులకు ఫీజు రియాంబర్స్ మెంట్ ఇయ్యాక దాదాపు 23 నెలలు డిగ్రీ పూర్తి అయినా విద్యార్థులు పై చదులకు పోవడానికి.టి సీ లు ఇయ్యకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుంది అని ఆయన తెలిపారు.23 నెలలు నుంచి విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో ఉన్నాయి అని ఆయన తెలిపారు.విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్ రాకపోవడం వల్ల, పై చదువులకు వెళ్ళడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన చెప్పారు.విదేశీ విద్యను అభ్యసిస్తునటువంటి అంబేద్కర్ స్కాలర్ షిప్.ఎస్ సీ. ఎస్ టి, బీసీ.జ్యోతిరావు పూలే స్కాలర్ షిప్, మైనారిటీ విద్యార్థులకి గత మూడు సంవత్సరల నుండి పెండింగ్ లో ఉన్నటువంటి 350 కోట్ల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ పనులు చేసిన తమ మంత్రులకు బిల్లులు క్లియర్ చెసింది కానీ విద్యాసంస్థ యాజమాన్యం లకు మాత్రం ఫీజురీయింబర్స్మెంట్ బిల్లులు క్లియర్ చేయలేకపోయారు అని ఆయన ఆరోపించారు.పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేసె వరకు బిఆర్ఎస్వీ తరుపున పోరాటం ఆగదు అని ఆయన అన్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న 8150కోట్ల ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఇల్లూరు గ్రామ ఎస్సీ కాలనీ వాసుల సమస్యపై డిప్యూటీ సీఎం మల్లు.భట్టి విక్రమార్క గారికి యువత వినతిపత్రం..



**-జన సముద్రం న్యూస్ ప్రతినిధి// గద్దల కళ్యాణ్...**

ఖమ్మం జిల్లా మధిర మండలం ఇల్లూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులు సమాధులకు మృతదేహాలను తీసుకువెళ్లే రహదారి పరిస్థితి అధ్వాన్నంగా ఉందని,వర్షాలు పడినప్పుడు రహదారి బాగా దెబ్బతిని, మృతదేహాలను తీసుకువెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామశాఖ అధ్యక్షులు పత్తెపరుపు సంగయ్య ,కోట.అంజయ్య,కోట.రాకేష్, అధ్వర్యంలో గ్రామ యువత కలిసి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి వినతిపత్రం అందజేశారు. సమాధుల వరకు సీసీ రోడ్డు నిర్మాణం మంజూరు చేయాలని వారు కోరారు.గ్రామ అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకుని ప్రజల కష్టాలను నివారించాలని యువత విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ నాయకులు కోట.వెంకటేశ్వర్లు(సోషల్ మీడియా ఇంచార్జ్) కోట.ఆశోక్ (సోషల్ మీడియా ఇంచార్జ్) గద్దల.రాకేష్ (యస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు) కటారపు.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

# అనాథ ఆశ్రమంలో అంగరంగ వైభవంగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టినరోజు వేడుకలు

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...



అందరికీ సుపరిచితులు కాంగ్రెస్ నాయకులు రాఘవరెడ్డి స్వరాజ్యం కుమారుడు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు అనాథ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ శ్రీ ఎర్రగుంట లక్ష్మీరమేష్ సారథ్యంలో మతిస్థిమితం కోల్పోయిన మానసిక వికలాంగులకు పండ్లు స్వీట్లు అందించి అనంతరం మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధి ఎన్నో పదవులను అధిరోహించి తెలంగాణ రాష్ట్రంలోనే ఎదురులేని వ్యక్తిగా గొప్ప శక్తిగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య భూమిక పోషించిన గొప్ప నాయకులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన వారి అభిమానులకు ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా కోణంపేటకు చెందిన రాంటెంకి శ్రీనివాస్ ఎన్నిక

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 :



నెన్నెల మండలం మారుమూల ప్రాంతమైన కోణంపేటకు చెందిన రాంటెంకి శ్రీనివాస్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ (%ు౯ా%) మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నిక అయినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న వెల్లడించారు. ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లా సమావేశం లో శ్రీనివాస్ రాంటెంకి పేరును ఉమ్మడి జిల్లా ఇంచార్జి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్ అధిష్టానానికి పంపగా రాష్ట్ర కార్యవర్గం ఆమోదం తెలిపి మొదటి విడతలో ఎంపిక చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. తనను నమ్మి పదవి ఇచ్చిన రాష్ట్ర కార్యవర్గానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా టీఆర్పీ పార్టీ బలోపేతానికి కృషి చేసి బాహుజన రాజ్యాధికారం కోసం పోరాడుతానని తెలిపారు,

# హలో దళిత అన్న నవంబర్ 1న చలో హైదరాబాద్

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (అక్టోబర్28)



వీర్నపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గద్దరాశి భగవంతం %మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందిఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూపద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సి జె ఐ బి ఆర్ గవైపై దాడిని నిరసిస్తూ నవంబర్ 1న హైదరాబాదులో నిర్వహించే దళితుల ఆత్మగౌరవ ర్యాలీ ని పెద్ద ఎత్తున విజయవంతం చేయుటకు రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో ఉన్న దళితులందరూ ప్రజాస్వామ్యవాదులు మానవతావాదులు పార్టీలకతీతంగా కులాలకు అతీతంగా పెద్ద ఎత్తున హైదరాబాద్ కు తరలివచ్చివిజయవంతం చేయాలని కోరుతున్నాంఅన్ని గ్రామాలలో వెహికల్ లు మాట్లాడుకొని పెద్ద ఎత్తున జిల్లాలో ఉన్న అన్ని మండలాల గ్రామాల నుండి పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిస్తున్నాం మనకు ఆత్మగౌరవమే ముఖ్యం ఏది కాదు అందుకని దాడి చేసినటువంటి లాయర్ ను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని దీని వెనకాల ఉన్న కుట్ర దారులను కూడా పట్టుకొని శిక్షించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నారు చలో హైదరాబాద్ అత్యంత సవాల్తో కూడుకున్నది మన దళితుల ఆత్మగౌరవం కోసం జరుగుతుంది కాబట్టి ప్రతి మాదిగ బిడ్డ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలనికోరుతున్నాం ఈ కార్యక్రమంలో
ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు
గద్దరాశి భగవంతం మాదిగ
మల్లారం రాజయ్య మాదిగ
పొత్తూరి మోజెస్ మాదిగ
మల్లారపు లక్ష్మణ్ మాదిగ
మల్లారపు రవి మాదిగ
పర్లపల్లి దేవయ్య మాదిగ
పసుల గంగరాజు మాదిగ
పసుల దేవరాజు మాదిగ
తదితరులు పాల్గొన్నారు
మీ గద్దరాశి భగవంతం మాదిగ
ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వీర్నపల్లి

# తీగల గుట్టపల్లిలో ఘనంగా ఛత్ పూజ పండగ

జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 28



కరీంనగర్ పట్టణం తీగలగుట్టపల్లి 2వ డివిజన్ లో ఉత్తరప్రదేశ్ సోదర సోదరీమణులు ఛత్ పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తీగలగుట్టపల్లి ఫోటో డివిజన్లోని బతుకమ్మ కుంట వద్ద ఈ పూజ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో బీజేపీ తాజా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ పాల్గొని , అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# భీమారం కోదండ రామాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28:



భీమారం మండల కేంద్రంలో గల కోదండ రామాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను మంగళవారం రోజున శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. వేణు చందర్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. వేణు చందర్ మాట్లాడుతూ భీమారం కోదండ రామాలయంలో భూక్య రాజ్ కుమార్ (బూరుగుపల్లి) సహకారంతో సీసీ కెమెరా ఏర్పాటు చేయడం చాలా సంతోషించా దగ్గ విషయమని, ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని నేరాలు జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడతా యన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కన్నయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొత్త పోటు రాజేశ్వర్ రెడ్డి, దుర్గం రాజు, బండి శ్రీరాములు, కాటారపు తిరుపతి , పాల్గొన్నారు

# విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...



మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలం, రేమిడిచర్ల గ్రామంలో 33/11 కేవీ నూతన విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా స్థిరంగా ఉండేలా, రైతులకు నిరంతర విద్యుత్ అందించేందుకు,పరిశ్రమలకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఈ ఉపకేంద్రం నిర్మాణం పూర్తయిన తరువాత పరిసర గ్రామాలకు నిరంతర, స్థిరమైన విద్యుత్ సరఫరా లభించనుంది.

# ప్రమాదాలకు నిలయంగా మారిన యూటర్న్

జనసముద్రంన్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




అశ్వారావుపేట పట్టణ మున్సిపాలిటీలో బస్టాండ్ నుండి భద్రాచలం వెళ్లే మార్గంలో సరైన చోట మార్గం ఇవ్వకుండా వారి సొంత ఆలోచనతో మార్గం ఇవ్వడం వలన అనునిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. టూ వీలర్స్, త్రీ వీలర్స్, ఫోర్ వీలర్స్ కటింగ్ చాలా ఇబ్బందికరంగా ఉంది. ఆ సైడ్ నుండి ఇటు, ఈ సైడు నుండి అటు వెళ్లే వాళ్లకు మార్గము అర్థం కావడం లేదు. అందువలన ప్రతిరోజు యాక్సిడెంట్లు జరుగుతూనే ఉన్నాయి. భారీ వాహనాలకు కటింగ్ చాలా ఇబ్బంది కరంగా ఉంది. ఇలాంటి అభివృద్ధి ఎవరి కోసం చేస్తున్నారో ప్రజలు మాకు అర్థం కావడం లేదు అని అంటున్నారు. ఈ కటింగ్ లో వెళ్లాలంటే మా ప్రాణం మీదకు వస్తుంది. ఈ సమస్యను పట్టించుకునే వారు ఎవరూ లేరు ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కావడం లేదు అని బాధితులు అంటున్నారు. ఆ చుట్టు ప్రక్కల ఉన్న షాప్ యజమానులు కూడా ఈ కటింగ్ వలన రోజు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఎవరు పట్టించుకోవడంలేదని వారు అంటున్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపించాలి అని వాహనదారులు,స్థానికులు అంటున్నారు.

# పుస్తె మట్టెలు పంపిణి చేసిన కరీంనగర్ ఆర్యవైశ్య నేతలు

జనసముద్రం న్యూస్ వీణవంక అక్టోబర్ 28



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద ఆర్య వైశ్యకుటుంబానికి చెందిన అమ్మాయి నవ్య వివాహం నవంబర్ 1 తేదీన నిశ్చయించడం కావడంతో ఆ నిరుపేద వివాహ కుటుంబానికి సహాయం చేయడానికి కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య నేతలు ముందుకు వచ్చారు .కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ దాతల సహకారం తో కరీంనగర్ లోని వైశ్య భవన్ లో పెళ్లికూతురు కి చీర, పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా.

రాజేందర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇకముందు కూడా చేస్తామని తెలిపారు,మమ్మల్ని ప్రోత్సాహస్తూ సహాయం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది వేణు గోపాల్, కోశాధికారి సుద్దాల వెంకటేష్, బొడ్ల శ్రీరాములు, తిరుపతి, అలెంకి సంతోష్ రాజ్, సంతోష్, కిరణ్ కుమార్ తో పాటు అమ్మాయి బంధువులు పాల్గొన్నారు..

# హలో విద్యార్థి చలో కలెక్టరేట్ కార్యక్రమం విజయవంతం చేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.28)



జనసముద్రం న్యూస్ బీబీనగర్:-బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రేపు జరిగే కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్వి బీబీనగర్ మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్ కోరారు.ఈ సందర్భంగా పచ్చిమట్ల గౌడ్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు.ఒకవైపు గురుకుల పాఠశాలను నిర్లక్ష్యం చేస్తూ మరో వైపు పేద విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వక విద్యార్థులు జీవితాలతో చెలగాటం చేసున్నారని ఆరోపించారు.రేపు జరిగే కార్యక్రమానికి విద్యార్థులు నాయకులు విద్యార్థులు హాజరుకావాలని కోరారు.

# మాజీ మంత్రి, హరీష్ రావు ను పరామర్శించిన,బిఆర్ఎస్ దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 28.
నల్గొండ జిల్లా. దేవరకొండ



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన నేత తన్నీరు హరీష్ రావు తండ్రి అయిన తన్నీరు సత్యనారాయణ ఈరోజు ఉదయాన్నే స్వర్గస్తులైనారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ హైదరాబాదులోని వారి స్వగృహంనకు వెళ్లి సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో సిరిసిల్లలో రక్తదాన శిబిరం

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ అక్టోబర్ 28




రక్తదానం చేసిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు ఏడపెల్లి మహేష్
తెలంగాణ పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించారు దేశ సేవలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారుఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు ప్రజా సేవలో సామాజిక బాధ్యతలో తన వంతు సేవను గుర్తిస్తూ వేములవాడ రూరల్ CI శ్రీనివాస్ SI వెంకట్రాజం అభినందించారు.

# హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

**-దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.28)**

జనసముద్రం న్యూస్ భువనగిరి:-హమాలి కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.మంగళవారం రోజున భువనగిరిలోని సుందరయ్య భవనంలోని ఆల్ ఆమాలి కార్మికుల వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ వడ్డెబోయిన యాదగిరి జగ్గయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హమాలి కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించినాయని,ప్రభుత్వాలకు ఆదాయం వచ్చే సివిల్ సప్లై హమాలీ గ్రామీణ అమలు బజార్ అమాలి గోదాం లిక్కర్ హమాలి కార్మికులుగా పనిచేస్తున్నారని,ఎలాంటి




చట్టాలు హక్కులు లేకుండా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా పెరుగుతున్న ధరలకు అనుకూలంగా రేట్లు పెంచకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని,యాక్సిడెంట్లు జరిగిన యాజమాన్యాలు ప్రభుత్వాలు మారిన హమాలి కార్మికుల బతుకులు మారలేదని,కార్మిక చట్టాలు కనీస సౌకర్యాలు కల్పించకుండా ఒకపక్క యాజమాన్యాలు మరోపక్క ప్రభుత్వాలు హమాలి కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నాయని,వెంటనే ప్రభుత్వాలు హమాలి కార్మికులకు సంక్షేమ కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు



చేయాలని,కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని,అన్ని మార్కె మార్కెట్లలో ఐకెపి సెంటర్లలో బెల్లం మంచినీళ్లు టెంట్ల సౌకర్యం కల్పించాలని,యూనిఫామ్స్ యూనిఫాంసు కార్మిక చట్టాలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,జిల్లా నాయకులు యాదగిరి,నాయకులు అంజయ్య,శంకరయ్య,నరసింహ,రమేషు,అంజయ్య,బిక్షం,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ధర్మ విజయ యాత్ర లో భాగంగా హైదరాబాద్ వచ్చిన జగద్గురు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి తీర్థ మహాస్వామి వారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 28 బ్యూరో చీఫ్**

ధర్మ విజయ యాత్రలో భాగంగా హైదరాబాద్ వచ్చిన జగద్గురు శృంగేరి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భార తీ మహాస్వామి వారిని నల్లకుంట లోని శంకరమఠంలో శ్రీ స్వామివారిని ముఖ్యమంత్రి గౌ. శ్రీ.రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా శంకరమఠంలోని గణపతి, శారదాంబ, చంద్రమౌడీశ్వర స్వామి, ఆదిశంకరాచార్య స్వామివార్లకు ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగద్గురు శంకరాచార్య స్వామి వారితో దక్షిణ కాశీగా వెలుగొందుతున్న



వేములవాడ అభివృద్ధికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న అభివృద్ధి పనుల గురించి తెలియజేశారు.ముఖ్యమంత్రి శ్రీరేవంత్ రెడ్డిస్వామివారి శుభాశీస్సులు పొందారు.



ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కూడా స్వామివారిని దర్శించి శుభాశీస్సులు పొందారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుని గా గాండ్ల సత్యనారాయణ.

**జనసముద్రం న్యూస్: లక్షెట్టిపేట: అక్టోబర్ 28**

లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా గాండ్ల సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నుకున్న గాండ్ల సత్యనారాయణను జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులకు సేవలందించే క్రమంలో బార్ అసోసియేషన్ మార్గదర్శకంగా ఉండాలన్నారు. పెండింగ్ కేసులను వీలైనంత మేరకు న్యాయవాదులు రాజీ మార్గం ద్వారా పరిష్కారమయ్యేలా కృషి చేయాలని



సూచించారు.

కాగా, గత బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కొమిరెడ్డి సత్తన్న కు, గాండ్ల సత్యనారాయణ కు సమాన ఓట్లు పోల్ కావడంతో నిబంధనల మేరకు ఆరు నెలల చొప్పున పదవీ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. దాంట్లో భాగంగానే గాండ్ల సత్యనారాయణ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేశారని తెలిపారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సత్యనారాయణ తనకు సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ ఆదర్శంగా ఉండేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ అజయ్ కుమార్, మాజీ అధ్యక్షులు కొమిరెడ్డి సత్తన్న, ఎలక్షన్ కమిషనర్ గోవిందరావు, ఏజీపీ బి సంతోష్, వైస్ ప్రెసిడెంట్ నలినీకాంత్, జనరల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఎన్ సత్య గౌడ్, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వరరావు, భూమారెడ్డి, సురేందర్, శ్రీధర్, కిరణ్ కుమార్, రవీందర్, రవికుమార్, జి పద్మ, రహమతుల్లా, రాజేశ్వర్, సదాశివ్, శివశంకర్, గణేష్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఎంజాయి పేరుతో గంజాయి వద్దు:దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 28 నల్గొండ జిల్లా. దేవరకొండ**

ఎంజాయి పేరుతో గంజాయి వద్దు అంటూ తెలంగాణ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి నవంబర్ 2వ తేదీ వరకు జరుగుతున్న బస్సు కళా జాత లో భాగంగా మంగళవారం నాడు దేవరకొండ పట్టణానికి చేరుకోవడం జరిగింది.బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన దేవరకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కళా జాత తెలంగాణ ప్రజా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మా నేతృత్వంలో 30 మంది కళాకారులు పాల్గొటున్న ఈ బస్సు



కళా జాత వివిధ విశ్వవిద్యాలయాలు, డిగ్రీ, జూనియర్ కళాశాలను సందర్శించి తమ సాంస్కృతిక కళా రూపాల ద్వారా విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతుంది అని. అదేవిధంగా ఈ బస్సు జాత ఎంపిక చేసిన జిల్లాలలోని మండల కేంద్రాలు, గ్రామాల్లో సైతం సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనుందని. తెలిసి తెలియక కొంత మంది విద్యార్థులు డ్రగ్స్, గంజాయి అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తును నశనం చేసుకుంటున్న ఈనేపథ్యంలో కళాజాత ద్వారా అవగాహన కల్పిస్తున్న ప్రజానాట్యమండలి బృందం వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి బృందం పల్లె నర్సింహా, కురిమిద్దె శ్రీనివాస్,లక్ష్మీనారాయణ, ఉప్పలయ్య,సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు ఎండి మైనొద్దీన్, పల్లా రంగారెడ్డి,నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు,ఎన్ వెంకటేశ్వర్రావు, జూలూరి జ్యోతిబస్,నూనె వెంకటేశ్వర్లు, ఏషామోని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# యువకుని ప్రాణాన్ని కాపాడిన ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్

**జనసముద్రం న్యూస్ - 28 అక్టోబర్, ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన లొల్లేటి విశ్వతేజ (18) భూబదలాయింపు విషయంలో న్యాయం జరగడం లేదంటూ నిరాశతో చింతలపల్లి గ్రామంలోని వాటర్ ట్యాంక్ ఎక్కి, తనపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేయబోయాడు. ఈ విషయం తెలుసుకున్న ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ సిబ్బంది బక్కయ్య, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డిలతో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సమయస్ఫూర్తిగా చర్యలు తీసుకున్నారు.





గంటపాటు బుజ్జగించిన అనంతరం యువకుడు వాటర్ ట్యాంక్ నుండి దిగేలా చేసి, తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చి అతన్ని తల్లి అరుణకు అప్పగించారు.యువకుని ప్రాణాన్ని కాపాడిన ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్, సిబ్బంది వెంకట్ రెడ్డి, బక్కయ్యలను సీఐ పులి రమేష్ అభినందించారు. మండల ప్రజలు పోలీసుల ఈ మానవతా చర్యపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రశంసలు కురిపించారు.

# దివ్యాంగుడికి కృతిమ కాలు అందజేసిన సానిక్షా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.శివ

**జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, అక్టోబర్ 28,మెదక్ జిల్లా:**

సానీక్ష ఫౌండేషన్ మరియు ఇక్షణ ఫౌండేషన్ సౌజన్యం తొ హైదరాబాద్ లోని భారత్ వికాస్ పరిషద్ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారం తొ గత మూడు నెలల క్రితం ఆక్సిడెంట్ లొ కాలు కోల్పోయిన బానోత్ రమేష్ ను ఉచితంగా కాలు వేయించడం జరిగింది. కాలు కోల్పోయి ఇబ్బంది పడుతున్న నిరుపేదలు ఎవరైనా ఉంటే మా దృష్టికి తీస్కొనిరండి వారికి కూడా మేము ఉచితంగా కాళ్ళు అందేలా మా వంతు కృషి చేస్తాము అని ఇక్షణ ఫౌండేషన్ సహా వ్యస్థాపకులు రాజశేఖర్ రెడ్డి, సానీక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివ తెలియజేశారు. ఈ కార్యక్రమం లొ ఇక్షణ ఫౌండేషన్ సహా వ్యవస్థాపకులు రాజశేఖర్ రెడ్డి, సానీక్ష ఫౌండేషన్ వ్యస్థాపకులు శివ, భారత్ వికాస్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, సానీక్ష ఫౌండేషన్ సభ్యులు భరత్,బలరాం, రాజేష్ పాల్గొన్నారు.




# ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ అక్టోబర్ 28**

వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం భూషణ్రావుపేట గ్రామానికి చెందిన తరి మనోహర్ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 3,00,000 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.


MULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.11620/CMRF-LOC/2025, Dated:28-10-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:27-10-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of THARI MANOHAR, S/O RAJAM, H.NO.3-48, BHUSHANRAOPET, JAGITAL to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.3,00,000/- (Rupees Three Lakh Only) to undergo TRANSJUGLAR INTRAHEPATIC PORTOSYSTEMIC SHUNT.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
THARI MANOHAR,
S/O RAJAM,
H.NO.3-48, BHUSHANRAOPET, JAGITAL

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# జూనియర్ అసిస్టెంట్ నుంచి ఏఎస్ వోగా

**జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం అక్టోబర్ 28 మెదక్ జిల్లా:**

గ్రూప్-2 ఫలితాల్లో మెదక్ జిల్లా కి చెందిన తారక సమత సత్తాచాటారు. మెదక్ పట్టణానికి చెందిన తారక మురళీ, జ్యోతి దంపతుల కుమార్తె సమత మొదటి నుంచి చదువులో చురుకుగా ఉండేది. ప్రభుత్వం జారీచేసిన గ్రూప్-4 పరీక్షల్లో 82 ర్యాంకు సాధించి. తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో జూనియర్ ఆసిస్టెంట్గా పని చేస్తున్నారు. తాజాగా ఆదివారం ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో 234 ర్యాంక్ సాధించి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఎంపికయ్యారు. తొలి ప్రయత్నంలోనే గ్రూప్-2కు ఎంపిక కావడం పట్ల సమతను పలువురు అభినందిస్తున్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు..

**మెట్ పల్లి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 28**

కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతూబోద్దీన్ పాషా జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యు ఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో కేక్ ఏర్పాటు చేసి పాషా తో కట్ చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్,పొట్ట రేవంత్,ముద్దం ప్రశాంత్,మజ్జు, దాసం చందు,మద్దెల వసంత్,నిరేటి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ రావు తండ్రి అంత్యక్రియలో పాల్గొన్న కోహెడ బిఆర్ఎస్ నేతలు

**జనసముద్రం న్యూస్, కోహెడ, అక్టోబర్ 28 : (కోహెడ ప్రసాదరావు)**

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు అంత్యక్రియల్లో కోహెడ మండలానికి చెందిన బిఆర్ఎస్ నేతలు తరలి వెళ్లారు. మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి మంగళవారం వేకువ జామున మృతి చెందడం పలువురు అగ్రనేతలు వెళ్లి ఆయనను పరామర్శించారు. కోహెడ మండలానికి చెందిన మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు తడకల రాజిరెడ్డి, వెంకటేశ్వర్ల పల్లి మాజీ సర్పంచ్ తోట ఆంజనేయులు, కూరెళ్ళ గ్రామపంచాయతీ మాజీ కోఆప్షన్ సభ్యులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి లు హైదరాబాద్ తరలి వెళ్లి మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



# పీజ్ రియంబర్స్మెంట్.బకాయిలు విడుదల చేయాలని ఎబివిపి డిమాండ్.




**జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.:**

మంగళవారం.ఆమనగల్లు ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కళశాల విద్యార్థులతో కలిసి డిప్యూటీ తహసిల్దార్. వినోద్ కుమార్. వినతి పత్రం అందజేశారు.అనంతరం ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి కావోస్తున్న గత 3 సంవత్సరాలుగా విద్యార్థులకు చెల్లించవలసిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8100 కోట్ల విడుదల చేయక విద్యార్థుల భవిష్యత్తుతో. చెలగాటం ఆడుతోంది సకాలంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవటం వలన ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు కళాశాలలను మూసుకునే దుస్థితి దాపురించిందని, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వం విద్యాసంస్థలు కూడా విద్యార్థులకు సర్టిఫికెట్స్ జారీ చేయటం లేదని ఫలితంగా విద్యార్థులు ఉన్నత విద్య కొనసాగించటంలేదు , స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వ బిక్ష కాదు విద్యార్థుల హక్కు వెంటనే ప్రభుత్వం పెండింగ్లో ఉన్న 8100 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి. డిమాండ్ చేసారు. లేని పక్షంలో ఎబివిపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వనికి వ్యతిరేకంగా విద్యార్థుల పక్షాన భారీ స్థాయిలో ఉద్యమాలు చేస్తామని అన్ని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో లండం మల్లేష్.గోరటి భరత్. కోట్ర సురేష్.పాత్లవత్ రాకేష్. చెన్నం శెట్టి మల్లేష్.ఎడవల్లి అంజి. నేనవత్ సురేష్.సుమన్ నాయక్ .తరుణ్ రాథోడ్ బద్రునాయక్.సునిల్.అనిల్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**జనసముద్రం న్యూస్ కరీంనగర్, అక్టోబర్ 28**

ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది బాధ్యతాయుతంగావ్యవహరించిప్రజలకునిష్పక్షపాతంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈ నెల 27 నుండి వచ్చే నెల రెండు వరకు నిర్వహిస్తున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం అధికారులతో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవల్లో నిజాయితీ పెంపొందించాలని అన్నారు. ప్రజా సేవలో పారదర్శకత, బాధ్యత చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి ఉద్యోగికి పనిలో జవాబుదారీతనం ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 14432, లోగో కు సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ ఎం. శ్రీనివాసరావు, ఆర్డీవో మహేశ్వర్,జెడ్పీ సీఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో విజిలెన్స్ వారోత్సవాలు - గోడపత్రిక ఆవిష్కరణ



**జనసముద్రం (అక్టోబర్ 28)**

కేంద్ర విజిలెన్స్ కమిషన్ నిర్వహిస్తున్న విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా తెలంగాణ విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ శిఖా గోయల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నేడు (మంగళవారం) తేది: 28.10.2025 రోజున రాజన్న సిరిసిల్ల ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. జిల్లా అధికారులు, సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలని బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని, నిబద్ధతతో పనిచేసి అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ విజయ్ శంకర్, ఇన్స్పెక్టర్ ప్రశాంత్ రావు, డీఆర్డీఓ శేషాద్రి, అటవీశాఖ అధికారులు, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 13వ రోజు అన్నదానం సందర్భంగా కీర్తిశేషులు

## ఓగిరెడ్డి గోవిందరెడ్డి జ్ఞాపకార్థం స్వాములుకి అన్నదానం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:28**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీవారుఏర్పాటు చేశారు.

13వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా కీర్తిశేషులు ఓగిరెడ్డి గోవింద రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఓగిరెడ్డి శ్రీనివాసరెడ్డి శ్రీమతి త్రివేణి దంపతులు వారి మనవడు అశ్వత్ గౌతమ్ రెడ్డి, వారి మనవరాలు సాధ్విక మరియు వారి కుటుంబ సభ్యులు, స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ అన్నదానంలో సుమారుగా 125 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు....

# మొంథా తుఫాన్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి




మాట్లాడుతున్న ఇంచార్జ్ వెంకటరమణ యుగంధర్ లు

**జనసముద్రం వీరబల్లి 28:**

మొంథా తుఫాన్ ప్రభావంతో అన్నమయ్య జిల్లా రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి, మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బహుజన సమాజ్ పార్టీ అన్నమయ్య జిల్లా రాజంపేట ఇంచార్జ్ వెంకటరమణ యద్రం జిల్లా అధ్యక్షులు అబ్బవరం యుగంధర్ లు సూచించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అన్ని నియోజకవర్గంలో అంటే మండలాల్లో , నష్టపోయిన మండలాల్లో వరి పంట దెబ్బతిని రైతులు నష్టపోయారని, ప్రభుత్వం గమనించి నష్టపోయిన పంటలపై సమగ్ర విచారణ చేసి తుఫాను ప్రభావం వల్ల వరి పంట, బొప్పాయి, పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని బి యస్ పి ప్రభుత్వాన్ని కోరారు.ఇన్ని రకాలుగా దెబ్బల మీద దెబ్బ తగిలిన రైతులకు ప్రభుత్వం ఏ రకమైన సహాయం చేయలేదని ఆరోపించారు. ఎన్నికల ముందు రైతుకు ప్రతి సంవత్సరం 20వేల ఆర్థిక సహాయం చేస్తామని చెప్పిన ప్రభుత్వం అది కూడా చేయలేదని ఆరోపించారు.ఇప్పటికైనా పాలకులు, జిల్లా అధికారి యంత్రాంగం సమగ్రమైన పరిశీలన చేసే పంట నష్టాన్ని అంచనా వేయాలని, నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని లేనియెడల భవిష్యత్తులో రైతులతో కలిపి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులు, పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలకు నివాళిగా మెగా రక్తదాన శిబిరం

- రక్తదానం ప్రాణధానంతో సమానం - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.
- అమరవీరుల త్యాగాలకు నివాళిగా మెగా రక్తదాన శిబిరం.




**జనసముద్రం (అక్టోబర్27),రాజన్న సిరిసిల్ల జిల్లా.**

అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణ పరిధిలోని కల్యాణ లక్ష్మీ గార్డెన్స్లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు. ఈకార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ముఖ్యఅతిథిగాహాజరై,రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేసి, రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు.

ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.

రక్తదానం ప్రాణధానంతో సమానమని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి జీవితాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

అమరవీరులవారోత్సవాల సందర్భంగా స్వచ్ఛందంగా యువత ,ప్రజలు,ఆటో డ్రైవర్లు,పోలీస్ అధికారులు, సిబ్బంది సుమారు 460 మంది రక్తదాన శిబిరంలో పాల్గొనడం అభినందించదగ్గ విషయమని,విధి నిర్వర్తనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని,ముఖ్యంగారక్తదానంపై వున్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు.మనం చేసే రక్తదానం వలన అత్యవసర సమయంలో,ప్రమాద సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి,తల సేమియా వ్యాధిగ్రస్తులకుఎంతగానోఉపయోగపడుతుందన్నారు .ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మధుకర్, నటేష్,ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు, డాక్టర్ సంధ్యారాణి,కరీంనగర్, సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాకు చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులుగుడ్లరవి,పెంద్యాలకేశవరెడ్డి,బుస్సఆంజనేయు లు ,కరీంనగర్,సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం : యార్లగడ్డ

- పుకార్లు నమ్మవద్దు తుఫాను బాధితులందరికీ పరిహారం ఇస్తాం
- తుఫాన్ బాధితుల ఆకలి తీర్చేందుకు అవసరమైతే సొంత నిధులు వెచ్చిస్తా





**గన్నవరం, అక్టోబర్ 28 ( జనసముద్రం ప్రతినిధి సురేష్ )**

కోస్తాజిల్లాలను వణికిస్తున్న మెంతా తుఫాను తీవ్రత కారణంగాఎటువంటివిపత్తువచ్చినా ఎదుర్కొనేందుకు గన్నవరం నియోజకవర్గంలో ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని తుఫాను పునరావాస శిబిరాలను మంగళవారం మధ్యాహ్నం యార్లగడ్డ సందర్శించారు.

ముందుగా చెంచుల కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాన్ని అనంతరం కేసరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిబిరాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పునరావాస శిబిరంలోని వసతులను పరిశీలించిన ఆయన బాధితులకు అందిస్తున్న ఆహారాన్ని రుచి చూశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావు మాట్లాడుతూ గన్నవరం మండలంలోని కేసరపల్లి గ్రామం తోపాటు చన్నుపల్లివారిగూడెం,కట్టుబడిపాలెం,కొండపావులూరు, పురుషోత్తపట్నం గ్రామాల్లో పునరావాస శిబిరాలు ఏర్పాటుచేసి450 మందిని శిబిరాలకు తరలించినట్లు తెలిపారు. శిబిరాలలో తలదాచుకున్న బాధితులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అదృష్టవశాత్తు ఇతర జిల్లాలతో పోల్చుకుంటే కృష్ణా జిల్లాలో తుఫాను ప్రభావం తక్కువగా ఉందని, గన్నవరం నియోజకవర్గంలో వర్షపాతం తక్కువగా నమోదు అయిందన్నారు.

గన్నవరం నియోజకవర్గంలోని అధికారులు అందరూ తుఫాన్ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ పునరావాస శిబిరాలకు తరలించేందుకు కృషి చేస్తున్నట్లు యార్లగడ్డ తెలిపారు. వాతావరణ శాఖ అధికారుల అంచనాల మేరకు భారీ వర్షాలు కురిస్తే పునరావాస శిబిరాలను మరిన్ని పెంచాల్సి ఉంటుందని, ఇందుకోసం అవసరమైతే గతంలో బుడమేరు వరదల మాదిరిగా తన సొంత నిధులు వెచ్చించి కళ్యాణ మండపాలను అద్దెకి తీసుకొని బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తుఫాన్ బాధితులకు సాయం పై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని పుకార్లు నమ్మవద్దని హితవు పలికారు. కుల, మత రాజకీయాలకు అతీతంగా బాధితులందరికీ ప్రభుత్వ సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. స్థానికులు ఇళ్ల స్థలాలు సమస్యను ప్రస్తావించగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశం ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనలో ఉందని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న వెంటనే ఇల్లు లేని పేద వారందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ సాయం అందించాలని మహిళలు కోరగా సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి సాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గ టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తుఫాన్ సహాయ చర్యల్లో పాల్గొని ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో తుఫాన్ బాధితులకు అండగా ఉండాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. జోరు వానలో తడుస్తూనే యార్లగడ్డ సహాయ శిబిరాలను సందర్శన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చిరుమామిళ్ల సూర్యం, ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, దయ్యాల రాజేశ్వరరావు, గొడ్డళ్ళ చిన్న రామారావు, కొలుసు రవీంద్రబాబు, టిడిపి నాయకులు సర్నాల బాలాజీ, కొల్లా ఆనంద్, బొప్పన హరికృష్ణ, బోడపాటి రవి , కోనేరు సందీప్, కుందేటి చంద్రశేఖర్, కోసూరు వెంకట్, అన్నే హరికృష్ణ, మల్లంపాటి జయకృష్ణ, కొసరాజు సాయిరాం, మేడేపల్లి రమ, జాస్తి శ్రీధర్, బండి వెంకట్రావు, కొమ్మరాజు సుధీర్, పడమట రంగారావు, బుస్సే నాగప్రసాద్, పరుచూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సైనికుడు మోడేపల్లి సంతోష్ కుటుంబాన్ని పరామర్శించిన బత్తుల బాబూరావు

## కుటుంబానికి జనసేన పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చిన న్యాయవాది బాబూరావు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 28**

“జనసేన పార్టీ కేవలం ఒక రాజకీయ శక్తి మాత్రమే కాదు, ఇది ఒక కుటుంబం. ఈ కుటుంబంలోని ప్రతి జన సైనికుడు మాకు ఎంతో విలువైనవాడు. ఇక్కడకు ఒక సైనికునిగా వచ్చి, పార్టీ ఆశయాల కోసం నిరంతరం శ్రమించిన మన సోదరుడు మోడేపల్లి సంతోష్ కుటుంబానికి కలిగిన కష్టాన్ని నేత తన కష్టంగా భావించి, అతను త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రముఖ న్యాయవాది, జనసేన పార్టీ నాయకులు తన వంతు సాయంగా ఫ్రూట్స్, మందులు, 5,000రూ.లు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో వారికి మేమున్నామంటూ కేవలం సానుభూతి చెప్పి వెళ్లడం లేదు. ప్రముఖ న్యాయవాదిగా, జనసేన నాయకునిగా నేను మీకు హామీ ఇస్తున్నాను, ఈ కుటుంబానికి జనసేన పార్టీ పూర్తి స్థాయిలో అండగా నిలబడుతుంది.

ꋶ మన నాయకులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయం జనసేన ఒక పార్టీ కాదు ఒక కుటుంబం జనసైనికులు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి తోడుగా ఉండటమే నిజమైన రాజకీయ లక్షణం.

ఈ కుటుంబానికి చట్టపరమైన సాయం, ఆర్థిక సాయం, భవిష్యత్తులో వారికి అవసరమైన ఇతర తోడ్పాటుఅందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. నిస్వార్థంగా పనిచేసిన మన సైనికుని కి కృషి ని పార్టీ ఎన్నటికీ మరువదు. అతను త్వరగా ఆరోగ్యం కోలుకునే శక్తిని ఆ కుటుంబానికి ఆ భగవంతుడు ఇవ్వాలని కోరుకుంటూ, మేము మీ వెంటే ఉన్నామని బాబూరావు మరోసారి ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో కొమెర అమరయ్య, చరక బాలయ్య, ఉప్పుతోళ్ల ప్రసాదు, కొమెర శ్రీను, బత్తుల శివ, తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ముప్పు ను అప్రమత్తతో ఎదుర్కొందాం.అధైర్యపడకండి..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, మాచర్ల, అక్టోబర్ 28:**

మొంథా తుఫాను తీవ్ర ప్రభావంపై కూటమి ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, నియోజకవర్గ ప్రజలు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

వాతావరణ శాఖ, విపత్తుల నిర్వహణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఇచ్చిన నివేదికలు ఆధారంగా అధిక వర్షపాతంతో కలిగే నష్టాన్ని ఇప్పటికే ప్రభుత్వం అంచనాకు వచ్చిందని..,

ఏపీ సచివాలయం నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు నిత్యం సమీక్షిస్తున్నారన్నారు.

ఇప్పటికే ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ట్రోల్ ఫ్రీ నెంబర్లనుజారీచేసిందని.., ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అలానే మాచర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులను అప్రమత్తం చేశామని.., పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా నేతృత్వంలో అనునిత్యం మానిటరింగ్ జరుగుతోందని వివరించారు.

తుఫాను బాధితుల సహాయం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ను ఏర్పాటు చేశామని, మండలాల వారీగా కంట్రోల్ రూం అధికారులను నియమించామని, 24 గంటలు ఏ సమయంలోనైనా మీరు సంప్రదిస్తే.., అధికార యంత్రాంగం సహాయ చర్యలు తక్షణమే అందిస్తారని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. అధికారులతో పాటు కూటమి ప్రభుత్వం శ్రేణులు కూడా సహాయ చర్యలకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ప్రజలు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ల వివరాలు....



కారంపూడి మండలం – 70930 04566, దుర్గి మండలం – 95732 71041, రెంటచింతల మండలం – 99899 91002, వెల్దుర్తి మండలం – 63005 02015, మాచర్ల మండలం – 63028 17715,మాచర్లమున్సిపాలిటీ – 9849905838

# గన్నవరం ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి..




**గన్నవరం: నియోజకవర్గ ఇన్చార్జ్ సురేష్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28 :-**

మొంథా తుఫాన్ విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. ఎవరు కూడా బయటకు రావడం గాని, ఊళ్లకు ప్రయాణాలు పెట్టుకోరాదు. సాధ్యమైనంత విధంగా అందరూ ఇళ్లల్లోనే ఉండేట్లు ఏర్పాటు చేసుకోవాలి. ఇప్పటి నుండి జరిగే పది గంటలు చాలా కీలకం,ప్రమాదకరం. విధ్యుత్ స్థంభించే అవకాశం ఉన్న నేపథ్యంలో టార్చిలైట్స్, క్యాండిల్స్ అందుబాటులో ఉంచుకోవలెను.

మొబైల్ ఫోన్లు ఛార్జింగ్ లో పెట్టుకోవలెను. సాయంత్రం 6 గంటల నుండి అత్యవసర సేవలు (పాల డైరీలు, కూరగాయలు, మెడికల్) మినహా అన్ని షాపులు మూసివెయ్యాలి.

ఏదైనా అత్యవసరమైతే హెల్ప్ లైన్ నెంబర్లకు కానీ,మీ గ్రామాల్లోని సచివాలయ సిబ్బందికి గాని,లేదా మీ ఏరియా పోలీస్ స్టేషన్ కు గాని సమాచారం ఇవ్వాలి.

జరగబోయే పది గంటలు అత్యంత కీలకం.ఎవరి జాగ్రత్తలు వారే వహించాలి.



# మట్టి ఖర్చులు అందజేత

**జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28.**

మాచర్ల పట్టణం 27 వ వార్డు చెందిన షేక్ నాగుల్ అనారోగ్య కారణాలతో మృతి మంగళవారం చెందారు. పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాలు మేరకు వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు నాగుల్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

కుటుంబ సభ్యులను ఓదార్చి, మట్టి ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మైనారిటీ నాయకులు అబ్దుల్ జలీల్, ట్రాక్టర్ కరీముల్లా, చికెన్ బాజీ, నాగూర్, సెల్ సత్తార్,ముస్తాఫ, సయ్యద్ కాజ, మండాది జానీ తదితరులు ఉన్నారు.

# సోమశిల మునగ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కడప ఆర్టిఓ జాన్ ఎర్విన్





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 28:**

ఒంటిమిట్ట మండలం మొంథా తుఫాన్ కారణం సోమశిల మనకు గ్రామాలు పెన్నా నది పరివాహ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కడప ఆర్డీవో జాన్ ఏర్విన్ పిలుపునిచ్చారు

పెన్న పేరూరు గ్రామంలోని సోమశిల వెనుక జలాలను మరియు లోతటు ప్రాంతలను పరిశీలించి మంగళవారం ఆర్డిఓ పరిశీలించారు.

ఎటువంటి విపత్కరిత పరిస్థితులను ఎదురుకోనేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని తగు సుచనలు సలహాలు ఇచ్చిన కడప ఆర్టిఓ వారి వెంటా ఒంటిమిట్ట తాసిల్దార్ దామోదర్ రెడ్డి సీఐ బాబు తదితర అధికారులు పాల్గొన్నారు



# జూలకంటి వారి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకురాలు వేముల మంగమ్మ

**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 28:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి లో జరిగిన మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పెద్ద కుమారుడు గౌతమ్ రెడ్డి తేజస్విని ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి మాచర్ల పట్టణం లోని పదో వార్డు టీడీపీ మహిళా నాయకురాలు వేముల మంగమ్మ రిసెప్షన్ కోసం ఏర్పాటు చేసిన బస్ లో వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమెతో పాటు పలువురు వార్డు వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అయ్యప్ప మరియు సర్వదీక్షా స్వాములకు నాలుగో సంవత్సరం జరుగుతున్న అన్నదాన కార్యక్రమం : పుల్లారావు నాయుడు



**జనసముద్రం న్యూస్ నూజెండ్ల మండలం, పల్నాడు జిల్లా, అక్టోబర్ 28:**

దాతలసహాయసహాకారాలతోచంద్రబోస్ సుచిత్ర సేవాసమితి ఆధ్వర్యంలో నూజెండ్ల మండలం రవ్వవరం గ్రామంలో అయ్యప్ప మరియు సర్వదీక్షాస్వాములకు నాలుగో సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమం జరుగుతున్నదని చంద్రబోస్ సుచిత్ర సేవా సమితి అధ్యక్షుడు ఏ. పుల్లారావు నాయుడు తెలియజేశారు.

గతంలో లాగే ఇప్పుడు కూడా మీ సహాయ సహాకారాలతో జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది. మహన్య ఎంటర్ప్రైజెస్ మహేష్ రెడ్డి 25 కేజీల బియ్యం, మునగాల రవీంద్ర రెడ్డి 25 కేజీల బియ్యం, పారెళ్ళ బాలకృష్ణ 25 కేజీల బియ్యం, ఓబులాపురం మల్లికార్జునరావు సన్నాఫ్ గురునాథం 50 కేజీల బియ్యం, నవంబర్ ఒకటో తేదీ శనివారం సద్దిదాతలు సవరం మల్లికార్జునరావు, శ్రావణి అయ్యప్ప స్వాములకు, సర్వ దీక్షాపరులకు ఇవ్వడం జరిగినది. కావున దాతలు సంప్రదించవలసినది చంద్రబోస్ సుచిత్ర సేవా సమితి, సెల్ నెంబర్... 9492188332 .

# మొంథా తుఫాన్ సహాయక చర్యల కోసం సన్నద్ధం



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, అక్టోబర్ 28:-**

తుపాన్ సహాయక చర్యల కోసం సన్నద్ధంగ ఉన్నామని, అన్నమయ్య జిల్లాలోని ములకలచెరువు అగ్నిమాపక అధికారి వీరభద్రరెడ్డి తెలిపారు.

మంగళవారం ములకలచెరువు అగ్నిమాపక కేంద్రంలోని యంత్రాంగాన్ని సిద్ధంచేసి, వారికి సహాయక చర్యలకు అవసరమైన సామాగ్రిని సమకూర్చా మన్నారు. పిటిఎం, ములకలచెరువు, బి. కొత్తకోట, తంబళ్లపల్లె తదితర ప్రాంతాల్లో మొంథా తుఫాన్ తో సమస్యల్లో చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడేందుకు, డీప్ డ్కెవర్స్, రెస్క్యూ బృందాలతో సిద్ధంగ ఉన్నామన్నారు.

# యువజనోత్సవంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌కు సత్కారం




**జనసముద్రం న్యూస్,జ్ఞానాపురం, విశాఖపట్నం,అక్టోబర్27**

జాతీయ సేవా పథకంలో సాధించిన విజయాలకు గాను, విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గుడ్ల కుశాంకను కళాశాలలో జరిగిన ఎక్సెల్సియర్ 2కె25 యువజనోత్సవం ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథి డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ లలిత్ బోహ్రా సత్కరించారు. మాజీ సైనిక అధికారి దివంగత శ్రీ గుడ్ల వేణు రెడ్డి మరియు శ్రీమతి హరిణి దుర్గ దంపతులకుజన్మించినకుశంక ఒక ప్రతిభావంతులైన విద్యార్థి. సమాజ సేవలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా చురుకుగా పాల్గొనడంతో పాటు, ఆమె జాతీయ సేవా పథకం మరియు నెహ్రూ యువకేంద్రం ద్వారా వివిధ యువత అభివృద్ధి కార్యక్రమాలలో కూడా పాల్గొంది. 2025 సంవత్సరానికి గాను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయ స్థాయి ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అవార్డును, కళాశాల స్థాయిలో ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అవార్డును, ఇండియన్ ఆర్మీ అసోసియేషన్, విశాఖపట్నం నుండి సత్కారంను ఆమె అందుకుంది. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి మార్గదర్శకత్వంలో, కుశంక కళాశాల, విశ్వవిద్యాలయం, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో అనేకప్రత్యేక ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆమె 2024–25 సంవత్సరంలో జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్ శిబిరం, మహారాష్ట్రలో ప్రీ – ఆర్.డి. శిబిరం, న్యూఢిల్లీలో జాతీయ యువజనోత్సవం, రాజస్థాన్లో జాతీయ యువజన సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఆమె ప్రతిభకు ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర గవర్నర్ ఆమెను అభినందించారు.

ఆమె మంచి జానపద నృత్యకారిణి. సమాజానికి తన శక్తి మేరకు సేవ చేయడం కొనసాగించాలనే గొప్ప ఉత్సాహం చాలా ఉంది అని ఆమె అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ హేమ, అధ్యాపకులు మరియు విద్యార్థులు కుశాంకను అభినందించారు.

# పెన్నా నది పరివాహక గ్రామాలను ప్రజలను అప్రమత్తం చేసిన ఎంపీడీవో సుజాతమ్మ





**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్, అక్టోబర్ 28:**

ఒంటిమిట్ట మండలం పెన్నా నదికి యువతల వైపు ఉన్న పెన్న పేరూరు,గంగ పేరూరు, నరసన్న గారి పల్లె, దర్జీ పల్లె గ్రామాలను ఎంపీడీవో సుజాతమ్మ మంగళవారం సందర్శించి గ్రామ ప్రజలను అప్రమత్తం చేశారు. పాడుబడిన ఇండ్లలో బయట వానకు తడవకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా . దర్జీ పల్లె హరిజనవాడ యందు పై పైకప్పు ఊడుతున్నందువలన ఎక్కువైనచో మీకు హైస్కూల్లో వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .భోజన సదుపాయం పంచాయతీ కార్యదర్శి వారు చూసుకుంటారు మీ ఇళ్లలో నీరు కారుతూ పై కప్పులు పడిపో స్థితిలో ఉన్నప్పుడు అందరికి కూడా హైస్కూల్లో పునరావాసం వసతి సదుపాయం ఏర్పాటు చేస్తాము అక్కడికి పోవాల్సిందిగా తెలిపియున్నారు .

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్ పంచాయతీ కార్యదర్శులు పరిమళ, సుధాకర్, గ్రామ ప్రజలు అందరూ కూడా పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం తగ్గించిన అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పునరుద్దించాలి

**- ఆర్థికలబ్ది పొందకనే కాలగర్భంలో కలిసిపోతున్న పెన్షనర్లు.**
**- ప్రభుత్వ ప్రతిష్టను ఇమిడింపి చేసాం.**
**- మూడు దశాబ్దాలుగా ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేశాం.**
**- ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాం.**
**- ప్రజలకు సేవ చేసిన పెన్షనర్లు.**
**- సర్కార్ సానుభూతితో వారికి అర్హత వున్న ఆర్థిక లబ్ధి చేకుర్చాలి.**





**కుందుర్పి, అక్టోబర్, 28, జనసముద్రం న్యూస్ :**

గత ప్రభుత్వం తగ్గించిన అడిషనల్ క్వాంటం ఆప్ పెన్షన్ ను పునరుద్దించాలని డిమాండ్ చేశారు, ఈ క్రమంలోనే ఆర్థిక లబ్ది పొందకనే పెన్షనర్లు కాలగర్భంలో కలిసిపోతున్నారని. కళ్యాణదుర్గం విశ్రాంతి ఉద్యోగుల సంఘం ,అధ్యక్ష కార్యదర్శులు, మల్లికార్జున, తిప్పేస్వామిలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన కళ్యాణదుర్గం పట్టణంలో విశ్రాంత ఉద్యోగుల భవనంలో జి, మల్లికార్జున అధ్యక్షతన ఆ సంఘం కార్యవర్గ సమావేశము నిర్వహించారు.

ఈ సమావేశంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు, మల్లికార్జున, తిప్పే స్వామిలు

ఈ సందర్భంగా మాట్లాడుతూ. 30 సంవత్సరాలుగా ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేసేమని పేర్కొన్నారు, ప్రభుత్వంప్రతిష్టనుఇనుమడింపజేసిమనివివరించారు, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి ప్రజలకు సేవ చేసిన ఘనతను పెన్షనర్లకు దక్కిందన్నారు. తద్వారా పెన్షనర్లను ప్రభుత్వం సానుభూతితో వారికి అర్హత ఉన్న ఆర్థిక లబ్ధిని చేకూర్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కరువు భత్యం ప్రకటించిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా దామాషా ప్రకారం కరువు భృతి పెన్షనర్లకు ప్రకటించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం , కార్యవర్గ నాయకులు,సభ్యులు, కృష్ణయ్య చౌదరి, పాండురంగ, వీరభద్రయ్య, అంపన్న, అంజనప్ప, కృష్ణమూర్తి , మరెన్న, మాచన్న, వన్నూరు స్వామి, పాతి రెడ్డి, భగవాన్ దాస్, ఫక్రుద్దీన్, ఇస్మాయిల్, నరసింహులు, నాగరాజు, గంగప్ప చంద్రశేఖర్, కృష్ణంరాజు తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న దేవస్థానం అధికారులు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు ద్వారకాతిరుమల మండలంలోని వివిధ గ్రామాలలో తుఫాను ప్రభావం వలన పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు మంగళవారం రాత్రి దగ్గరుండి మరి పంపిణీ చేస్తున్న మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, 350 ఆహార పొట్లాలను, తయారుచేసి పంపిణీ చేసిన ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వారు ఈ కార్యక్రమంలో ద్వారక తిరుమల దేవస్థానం కార్యనిర్వహణ అధికారి, ఎన్ వి సత్యనారాయణ మూర్తి, ఏఈఓ నటరాజు , సూపర్డెంట్ కిషోర్ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, దేవస్థానం సిబ్బంది తదితరులున్నారు.

# గంజాయి మరియు డ్రగ్స్ ప్రమాదాలు – యువత భవిష్యత్తు భద్రత" అంశంపై అవగాహన కార్యక్రమం



**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28 ( పామిడి)**

పామిడి జూనియర్ కాలేజీలో లో ఆర్ కె రవి కృష్ణ, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మరియు జిల్లా ఎస్పీ. పి. జగదీష్, సూచనలతో, అనంతపురం జిల్లా పామిడి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో పామిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగేందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ

"డ్రగ్స్ వాడకం మన జీవితాన్ని నాశనం చేస్తుంది. ప్రతి విద్యార్థి బాధ్యతగా ఉండి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి" అని సూచించారు.తదనంతరం ఈగల్ సెల్ అనంతపురం ఇన్‌చార్జ్ సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు గారు విద్యార్థులకు డ్రగ్స్ రకాల గురించి వివరించి, వాటి వాడకం వల్ల కలిగే మానసిక, శారీరక మరియు సామాజిక నష్టాలు గురించి వివరించారు.

అలాగే ఎన్ డి పి ఎస్ చట్టం కింద డ్రగ్స్ వినియోగం, నిల్వ, రవాణా, విక్రయం వంటి కార్యకలాపాలకు కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు.

# నిండిన బహుదా, రెండు గేట్లు ఎత్తి నీటిని వదిలిన అధికారులు





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, అక్టోబర్ 28:-**
గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిమ్మనపల్లి లోని బహుదా ప్రాజెక్ట్ పూర్తిగా సోమవారం ఉదయానికి నిండింది. తర్వాత రెండు గేట్స్ ఎత్తి నీటిని బయటకు వదులుతున్నారు. ఈ సందర్భంగా గా స్థానిక తహసీల్దార్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ బహుదా పరివాహక ప్రాంత పజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ నది వైపు వెళ్లకుండా చేస్తున్నారు.

# మదనపల్లిలో పునరావాస కేంద్రాలను తనిఖీ చేసిన మునిసిపల్ కమిషనర్



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, అక్టోబర్ 28:**
మదనపల్లెలోని పునరావాస కేంద్రాలలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల మంగళవారం భోజన వసతిని పరిశీలించారు. స్థానిక కోటబడి మున్సిపల్ హెూప్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి స్థానికంగా ఉండే ముగ్గురు మహిళా నిరాశ్రయులు రాత్రి రావడంతో వారికి అన్ని వసతులు సమకూర్చారు.
భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అందుబాటులోఉంచి, సిబ్బందిని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశామని కమిషనర్ స్పష్టం చేశారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్- కురబలకోట



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, అక్టోబర్ 28:**
అన్నమయ్య జిల్లాలోని కురబలకోటలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు మదనపల్లె డీఎస్పీ మహేంద్ర, రూరల్ సర్కిల్ సీఐ సత్యనారాయణ లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసిన వివరాలను మంగళవారం మదనపల్లి రూరల్ సర్కిల్ ఆఫీసులో వెల్లడించారు. నిందితులు మదనపల్లె మంజునాథ కాలనీకి చెందిన మూడే మణికంఠ నాయక్(19), పోతబోలు గ్రామం, కురవపల్లికి చెందిన మలకుంట్ల గోవిందు(67) లు కురబలకోట రైల్వే బ్రిడ్జికి సమీపంలోని, నాగలరాళ్ల వద్ద గంజాయి విక్రయిస్తుండగా రూరల్ సర్కిల్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐ దిలీప్ కుమార్ లు సిబ్బందితో వెళ్లి, నిందితులను పట్టుకొని 2కేజీల గంజాయిని సీజ్ చేశారు. అనంతరం వారిని ముదివేడు పోలీస్ స్టేషన్ కు తరలించి ఎన్డీపీఎస్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు.

# భూ వివాదాలకు, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపండి.:మంత్రి మండిపల్లి





**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28**
పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.
ఈ సందర్భంగా మంత్రి ని పలువురిని కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు..
ఈ సందర్భంగా పలువురు అధికారులు నాయకులు దుశాలవ, పుష్పగుచ్చమ్మలతో మంత్రి ని ఘనంగా సన్మానించారు..

# దిన్నెపల్లెకు చెందిన గువ్వల రవి మృతదేహానికి నివాళులు అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు




**రాయచోటి జనసముద్రం అక్టోబర్ 28**
రాయచోటి పట్టణం ఎస్ ర్ కల్యాణ మండపం దగ్గర నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో సంబేపల్లె మండలం గురిగింజకుంట గ్రామం దిన్నెపల్లెకు చెందిన గువ్వల రవి మరణించగా పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి పరామర్శించారు



# లక్కిరెడ్డిపల్లె మండల ప్రజలు

## 'మెంథ 'తుఫాన్ కారణంగా జాగ్రత్తగా ఉండాలి

**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28**
లక్కిరెడ్డిపల్లె మండలంలో మెంత తుఫాను కారణంగా వర్షం ఎక్కువగా కురుస్తున్న వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షం వస్తున్న సమయంలో కరెంటు స్తంభాలను తాకరాదు మరియు చెట్ల కింద నిలబడరాదు పిల్లల బయటికి పంపరాదు అనవసరంగా ప్రజలు బయటికి రాకూడదు అని జాగ్రత్తలు తెలియజేశాడు ప్రజలకు అందుబాటులో అధికారులు అన్ని డిపార్ట్మెంట్స్ అధికారులు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు వాగులు వంకలు వంటి ప్రాంతాలకు చిన్న పిల్లలను పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే వీధులలో ఉన్న విద్యుత్ స్తంభాల వద్ద నిలబడుకో రాదని అలాగే కరెంటు స్తంభంకు ఉన్న స్టే వైర్లు వంటివి తాకూడదని సూచించారు మండలంలో ఎక్కడైనా వాగులు వంకలు వంటి ఎక్కువగా వస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు

# కొనుగోళ్లలో వేగం పెంచాలి:- జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశం



**జనసముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 28 :**
**(కోహెడ ప్రసాదరావు)**
సిద్దిపేట జిల్లాలో అన్ని వరి ధాన్య కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు.
సక్రమంగా ధాన్యం సేకరణ, కేంద్రం లో అన్ని సదుపాయాలు, తేమశాతం రాగానే వెంటలే లోడ్ చేసేవిధంగాపనిచేయాలనిఅధికారులకుసూచించారు.
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం మరిముస్యాల, గౌరయపల్లి గ్రామాల వరి ధాన్య కొనుగోలు కేంద్రాలనుజిల్లా కలెక్టర్ కే హైమావతి మంగళవారం క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు.
సెంటర్ లలో గన్ని బ్యాగ్ లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, కంతాల, పాడి క్లీనర్లు, వేసవి కాలం దృష్టి కుండలో తాగునీటి వసతి, అకాల వర్షాలు వల్ల ధాన్యం తడవకుండా టార్పలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. తేమశాతం చెక్ చేసి తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
వాతావరణ శాఖ సూచనల మేరకు అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు వరి కోతలు కొయ్యని వారు వాయిదా వేయాలని కోసిన వారు టర్పాలిన్ కవర్లు కప్పి చుట్టూ నీరు చేరకుండా కాలువల చేసుకోవాలని సూచించారు. గన్ని బ్యాగ్ లు చిరిగినవి వస్తున్నాయని వాటిలో ధాన్యం నింపేలా లేవని వాటిని మార్చాలని రైతులు కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. చిరిగినవి అన్ని పక్కకు పెట్టాలని మంచి గన్నిలలో మాత్రమే నింపాలని అలాగే ధాన్యం వ్యవసాయక్షేత్రం వద్ద అరబెట్టుకుని తీసుకురావాలని రైతులకు పిలుపునిచ్చారు.
కలెక్టర్వెంట ఏపీఎం లు, సెంటర్ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఘట్కేసర్ ద్వారా కంటి పరీక్షలు






**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(అక్టోబర్.28) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ మున్సిపల్ ఆవరణలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సారా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ కన్న పరశురాం గౌడ్,మార్కెటింగ్ ఎల్ఎన్ కృష్ణ జీవన్ బజాజ్,జిల్లా చీఫ్ అడ్మినిస్ట్రేటర్ ఎల్ఎన్ చందగిరి ప్రసాద్,మేడిపల్లి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ వేముల నాథంగౌడ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ
కంటి పరీక్షలకు సంబంధించి మున్సిపల్ ఆఫీస్ లో మనకు సహకరించిన మున్సిపల్ కమిషనర్ రాజేష్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ మౌలాలి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సుమారు 100 కు పైన మున్సిపల్ సిబ్బందికి మరియు గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మన ట్రెజరర్ సన్నిధి కృష్ణ ప్రసాద్,లయన్స్ వైస్ ప్రెసిడెంట్ రేసు లక్ష్మారెడ్డి, లయన్ బండారి శ్రీనివాస్ గౌడ్,లయన్ లంబ సత్యనారాయణ,లయన్ నగేష్ కుమార్ గుప్తా,లయన్ బిందు,లయన్ మాధవి,లయన్ లక్ష్మి,లయన్ మమతా శర్మ,లయన్ డాక్టర్ జంగయ్య,లయన్ లక్ష్మారెడ్డి, లయన్ చందుపట్ల లక్ష్మారెడ్డి,లయన్ వేణుమాధవ్, లయన్రవిశంకర్,లయన్ఎస్రాజు,ఎన్ నర్సింగరావు మరియు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా పోషక మాస ముగింపు వేడుకలు:-పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమావతి




**జనసముద్రం న్యూస్ ,కోహెడ,**
**అక్టోబర్ 28: (కోహెడ ప్రసాదరావు)**
సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళ , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల విద్యార్థినిలతో పోషక మాసం ముగింపు ముగింపు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. 17 సెప్టెంబర్ నుండి 16 అక్టోబర్ వరకు పోషక మాసం కార్యక్రమాల్ని నిర్వహించారు. ముగింపు వేడుకలకుహాజరైన జిల్లా కలెక్టర్ కే.హేమావతి బాలామృతంతో వండిన వంటకాల స్టాళ్లను తిలకించి ఆయా ఆహారాన్ని రుచి చూసారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి పోషక మాసం ముగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ, పంచభూతాలు మన శరీరంలో ఉన్నాయి అవి సరిగా పని చెయ్యాలంటే సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవాలనీ అది వయసును బట్టి ఆహారం తీసుకోవాలన్నారు. తల్లి గర్భంలో ఉన్నప్పుడు తీసుకునే ఆహారం బిడ్డ ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందనీ శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదగాలంటే ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి కౌమార బాలికలు పౌష్టికాహారంతీసుకోవడంతోపాటుయోగా,వ్యాయామం, నడక చెయ్యాలన్నారు. ఆరోగ్యవంతమైన వారి మోహంలో బ్రైట్ నెస్ కనబడుతుందనీ, తల్లులు తప్పకుండా తమ పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం ఇంట్లోనే ఆహారం వండి పెట్టాలనీ బైట ఆహారం పిల్లలకు అందించరాదన్నారు. పోషకమాసం కార్యక్రమం ద్వారా పౌష్టికాహారం విలువను జిల్లా సంక్షేమశాఖ జిల్లా వ్యాప్తంగా తల్లిదండ్రులకు, గర్భిణీ స్త్రీలకు తెలియజేసారని వారి సూచనల మేరకు అందరు తప్పకుండా సమతుల్యమైన పోషకాహారం తీసుకోవాలని అన్నారు. అలాగే ఐకెపి వారి కిషోర బాలికా స్వయం సహాయక సంఘాలలో 14 నుండి 19 సంవత్సరాల మధ్య గల బాలికలు జాయిన్ కావాలని,
ఆరోగ్యవంతమైన మహిళలకే ఆరోగ్యవంతమైన పిల్లలు పుడుతారు. కాబట్టి చిన్ననాటినుండే సమతుల్య ఆహారం తీసుకోవాలనీ, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు తప్పకుండా సమతుల్య పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.
చైల్డ్ మ్యారేజ్ పై స్కిట్ ప్రదర్శించిన బాలసదనం బాలలకు, ఊబకాయం పై నిర్వహించిన డ్రాయింగ్ పోటీలో విజేతలకు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా బహుమతులు అందించారు. ఉత్తమ అంగన్వాడీ సూపర్వైజర్లకు, టీచర్లకు, సిబ్బందికి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి దేవకదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ ధనరాజ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, సిడిపిఓలు, అంగన్వాడి సూపర్వైజర్లు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీర జవాన్ తిక్క సందీప్ కుటుంబాన్ని పరామర్శించిన డిసిపి పద్మజా రెడ్డి




**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(అక్టోబర్.28)జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘట్కేసర్ వాస్తవ్యుడు తిక్క సందీప్ అనే జవాన్ నక్సలైట్స్ మందు పాతర లో చనిపోయిన విషయం తెలిసిందే,అయితే పోలీస్ సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం రోజున మల్కాజ్ గిరి డీసీపీ పద్మజా రెడ్డి,ఏసీపీ చక్రపాణి వారి ఇంటికి వెళ్లి వారి తల్లిని,భార్యని,తమ్ముడు ను కలిసి వారికి మనో ధైర్యం చెప్పి,వారికీ భరోసా కల్పించి డిపార్ట్మెంట్ పరంగా మేము మీ కుటుంబం వెంట ఉంటాము అని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది అని తెలియచేసారు.

# ఒంటిమిట్టలో 37 కోట్లతో 100 గదుల వసతి సముదాయం నిర్మాణం

**ఒంటిమిట్ట ,జన సముద్రం న్యూస్,అక్టోబర్ 28:**
తిరుమలలో మంగళవారం జరిగిన టిటిడి బోర్డు సమావేశంలో 37 కోట్ల రూపాయల వ్యయంతో ఒంటిమిట్టలో 100 గదుల యాత్రికుల వసతి సముదాయం నిర్మాణం చేపట్టాలని బి ఆర్ నాయుడు నాయకత్వంలో జరిగిన టిటిడి బోర్డు నిర్ణయం తీసుకుంది. త్వరలో ఒంటిమిట్టలో యాత్రికుల సౌకర్యార్థం 100 గదుల భారీ యాత్రికుల సముదాయాన్ని నిర్మించడం పట్ల స్థానికంగా ఒంటిమిట్ట మండలంలో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది.

# దుబాయ్ లోని సాదీ జర్మన్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఎల్లారెడ్డిపేటకు చెందిన బాల మహేందర్



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (అక్టోబర్28)**

నా భర్తను బతికించండి
దాతలారా సహాయం చేయండి

ఉన్న ఊరిలో ఉపాధి కరువై కుటుంబంను పోషించడం కోసం దుబాయ్ దేశం వెళ్లిన ఎల్లారెడ్డిపేటకు చెందిన ఓ యువకుడు దుబాయ్ దేశంలో అనారోగ్యంకు గురైన మహేందర్ దీనగాధ ఇది ఎల్లారెడ్డిపేటకు చెందిన బాల మహేందర్ (43) బతుకు దెరువు కోసం దుబాయ్ దేశానికి మెటాక్ జనరల్ కాంట్రాక్టింగ్ కంపెనీ లో లేబర్ వీసాపై వెళ్ళాడు. వెళ్లిన కొద్ది రోజులకు అనారోగ్యం బారిన పడినాడు.కంపెనీ వారే సుమారు 50 లక్షల వరకు ఖర్చు పెట్టారు. మహేందర్ కు భార్య బాల సంధ్య, ఇద్దరు పిల్లలు సాయి ప్రణీత, (16) వినయ్ కుమార్ (14)ఉన్నారు. బాల సంధ్య బీడీలు చూడుతూ కుటుంబాన్ని పోషిస్తుంది.సాయి ప్రణీత ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వీర్నపల్లి మోడల్ స్కూల్ లో చదువుతుంది. కుమారుడు వినయ్ కుమార్ ఎల్లారెడ్డిపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. మహేందర్ తల్లి బాల బాల్ లక్ష్మి గత 16 నెలల క్రితం క్యాన్సర్ వ్యాది తో బాధపడుతూ చనిపోయింది.తండ్రి బాల మల్లేశం గత ఎనిమిది నెలల క్రితం పక్షవాతంకు గురై చనిపోయాడు.తండ్రి చనిపోయిన నెల రోజులకే దుబాయ్ లో మహేందర్ అనారోగ్యం కు గురై దుబాయ్ లోని సౌదీ జర్మన్ హాస్పిటల్ లో మూడు నెలలకు పైగా కంపెనీ డబ్బులు లక్షలాది రూపాయలు వెచ్చించి చికిత్స చేయించింది. మూడు నెలల పాటు మహేందర్ కోమాలోనే ఉన్నాడని కంపెనీ నుండి ప్రతిరోజూ ఫోన్ ద్వారా ఆరోగ్య పరిస్థితి వివరించారని మహేందర్ కుటుంబసభ్యులు తెలిపారు. ఇంకా ఆరోగ్యం కుదుట పడలేదని చికిత్స కోసం స్వగ్రామంకు పంపిస్తున్నట్లు కంపెనీ
యాజమాన్యం ఫోన్ ద్వారా సమాచారం అందించగా మహేందర్ తమ్ముడు బాల పూర్ణ చందర్ మంగళవారం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు మహేందర్‌ను తీసుకురావడానికి వెళ్ళాడు.బుధవారం ఉదయం ఆరు గంటలకు మహేందర్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకోనున్నారు.అక్కడి నుండి మహేందర్ ను ప్రత్యేక అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం అస్పత్రికి తరలించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అంబులెన్స్ కు కూడా చేతిలో చిల్లిగవ్వ లేక తెలిసిన వారి వద్ద సుమారు 40 వేల రూపాయలు అంబులెన్స్ కోసం అప్పు తీసుకువెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.దాతలు, మానవతావాదులు స్పందించి మహేందర్ చికిత్స కోసం 9640048582, 9573118869 కు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని మహేందర్ కుటుంబ సభ్యులు వేడుకున్నారు.

# సవన్న సీడ్స్ తో అధిక దిగుబడులు...
## సవన్నా సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రగతిశీల రైతుల సమావేశం

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28**

సవాన్న సీడ్స్ వల్ల అధిక దిగుబడులు పొందవచ్చని సవన్నా సీడ్స్ కంపెనీ డెవలప్మెంట్ మేనేజర్ దేవేందర్ రాణా పేర్కొన్నారు.మంగళవారం
కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి గ్రామంలో సవన్నా సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రగతిశీల రైతుల సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు రైతుల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా సవన్నా సీడ్స్ కంపెనీ డెవలప్మెంట్ మేనేజర్ దేవేందర్ రాణా, రీజినల్ మేనేజర్ జి. శ్రీనివాస్, టెరిటరీ మేనేజర్ పత్తి ఆదిత్య, అలాగే కల్వకుర్తి ఎస్‌డిఏ రమేష్ నాయక్ పాల్గొన్నారు
ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ, సవా-7501 స్మార్ట్ రైస్ (హైబ్రిడ్) రకం విత్తనాల ప్రయోజనాలను వివరించారు.
ఈ విత్తనాలు ప్రస్తుతం మార్కెట్లో అత్యాధునిక సాంకేతికతతో అభివృద్ధి చేయబడినవని, రైతులు వీటిని వాడడం ద్వారా అధిక దిగుబడిని, మెరుగైన నాణ్యతను, వ్యాధి నిరోధకతను పొందవచ్చని



పేర్కొన్నారు.సవన్నా సీడ్స్ కంపెనీ ఎల్లప్పుడూ రైతుల అభివృద్ధికే కట్టుబడి ఉంది. అధిక దిగుబడి, తక్కువ నీటి అవసరం, మట్టి రకానికి సరిపోయే గింజలను అందించడం మా లక్ష్యం అని పేర్కొన్నారు.సవా-7501 స్మార్ట్ రైస్ విత్తనంతో రైతులు సగటు కంటే 20-25 శాతం ఎక్కువ దిగుబడి పొందవచ్చని, ఇది మార్కెట్లో ఇప్పటికే విశేష ఆదరణ పొందుతోందని తెలిపారు.
టెరిటరీ మేనేజర్ పత్తి ఆదిత్య, రమేష్ నాయక్ పాలుగొని తదితరులు రైతులకు విత్తనాల నాటడం నుండి పంట కోత వరకు పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులను వివరించి, ఫీల్డ్ లెవెల్లో సాంకేతిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.
సమావేశంలోపాల్గొన్న రైతులు కంపెనీ ప్రతినిధులతో సవివరంగాచర్చించితమఅనుభవాలనుపంచుకున్నారు . ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా సవన్నా సీడ్స్ కంపెనీ తరఫున రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వాహనాల తనిఖీ నిర్వహించిన పోలీసులు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా**
**(అక్టోబర్.28) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ ఎఫ్ సి నగర్ వద్ద ఎస్సై శేఖర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా ఎస్సై శేఖర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తమ వాహనానికి సంబంధించిన పేపర్లు తమ వద్ద ఫోన్లో గాని,పేపర్ రూపంలో గానీ తమ వద్ద ఉండేలా చూసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# విద్యార్థులు తిన్నాకే టీచర్లు తినాలి
## - విద్యార్థుల భోజనాలు పట్టించుకోని టీచర్లపై కలెక్టర్ఆగ్రహం



**జనసముద్రం న్యూస్, కోహెడ,**
**అక్టోబర్ 28: (కోహెడ ప్రసాదరావు)**

సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల భోజనాలను పర్యవేక్షించాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థులు తిన్నాకే వారు తినాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.
సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్పల్లి గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల తెలంగాణ సామాజిక బాలికల గురుకుల పాఠశాల లో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు భోజనం చేస్తుంటే టీచర్ లు ఎవ్వరు మానిటర్ చెయ్యట్లేదనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.
విద్యార్థులు బోజన ప్రక్రియను మానిటర్ చేస్తేనే వారు క్రమశిక్షణా పాటిస్తారని ఇష్టానుసారంగా వదిలేస్తే ఎలా అని ప్రిన్సిపల్ పైన మండిపడ్డారు. రోజు విద్యార్థులందరూ తిన్నకే టీచర్ లు అందరూ తినాలనిప్రిన్సిపల్, ఉపాధ్యాయులను హెచ్చరించారు. ఆహార పదార్థాలను తనికి చేశారు. విద్యార్థుల హాజరు ప్రకారం రైస్ కూరగాయలు కొలత ప్రకారం ఇవ్వాలని ఫుడ్ చెకింగ్ టిచర్ ను ఆదేశించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల భోజనం వసతి, చదువు విషయం లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రవి(22)
## భౌతికకాయానికి నివాళులర్పించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**సందేపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28**



సంబేపల్లి మండలం గురిగింజకుంట గ్రామం దిన్నెపల్లెకు చెందిన గువ్వల రవి సోమవారం రాయచోటి రింగ్ రోడ్డు వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో మృతి చెందాడు విషయం తెలుసుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడైన డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మంగళవారం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో రవి మృత దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.
గువ్వలరవికుటుంబాన్నిఅన్ని విధానాలు ఆదుకుంటామని తెలియజేశారు..

# తుఫాన్ కురుస్తున్న సందర్భంగా రామపురం మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి: మండల ఎమ్మార్వో. వెంకటేశ్వర్లు



**రామాపురం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28**

అన్నమయ్య జిల్లా రామాపురం మండల తాసిల్దార్ శ్రీ వెంకటేశ్వర్లు మండలంలో తుఫాన్ కురుస్తున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. వర్షం వస్తున్న సమయంలో కరెంటు స్తంభాలను తాకరాదు మరియు చెట్ల కింద నిలబడరాదు పిల్లలు బయటికి పంపరాదు అనవసరంగా ప్రజలు బయటికి రాకూడదు అని ప్రజలకుతెలియజేయాలని మండల అధికారులను ఆదేశించారు ప్రజలకు అందుబాటులో అధికారులు అన్నీ డిపార్ట్మెంట్ అధికారులు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు

# సీనియర్ వైసిపి కార్యకర్త మృతి.

**పుల్లల చెరువు,అక్టోబర్ 29 జనసముద్రం న్యూస్.**



మండలకేంద్రమైన పుల్లల చెరువు కు చెందిన వైఎస్సార్సిపి సీనియర్ కార్యకర్త ఆకుల.పెద్ద చెన్నయ్య సోమవారం మృతి చెందారు.చెన్నయ్య మృతి తో కుటుంబం,బంధువుల్లో విషాద ఛాయలు అలుముకున్నారు.
మరణ వార్త తెలుసుకున్న టిడిపి,వైసిపి నాయకులు చెన్నయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.చెన్నయ్య మంచి వ్యక్తిగా పేరు పొందా డాని, చెన్నయ్య మృతి వైసీపీ కి తీరని లోటని,ఆయన పార్టీ కి చేసిన సేవలు మారువలేనివాని,ఆయన ఆత్మకుశాంతి కలగాలని వైసిపి నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దోమకాల. వెంకటేశ్వర్లు,రాష్ట్ర మహిళా విభాగం ప్రధానకార్యదర్శి ఉడుముల. అరుణారెడ్డి,రాష్ట్ర పంచాయతి రాజ్ వింగ్ ఉపాధ్యక్షులు భూమిరెడ్డి.సుబ్బారెడ్డి,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొర్లకుంట.జానకీ రఘు,మండలపరిషత్ ఉపాధ్యక్షులులింగంగుంట్ల.రాములు,వైసీపీ నాయకులు ఎం.వాసు,కె.కాశయ్య,కుడుముల సుందర రావు, కంచర్ల దినేష్, కాయకోకుల బచ్చయ్య, వంకర బోయిన అంజి వేముల రవణమ్మ కంచర్ల ఏడుకొండలు పాల్గొన్నారు .

# జీవాల సంతకు వచ్చిన రైతులకు, వ్యాపారులకు అల్పాహారాన్ని అందించిన మార్కెట్ చైర్మన్ షపి నాయక్





**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ అక్టోబర్ 28**

లక్కిరెడ్డిపల్లి మండలం లో కొత్తగా ఏర్పాటు చేసిన జీవాల సంత కు తుఫాను సైతం లెక్కచేయకుండా వచ్చినటువంటి రైతులకు వ్యాపారులకు, మంగళవారం ఉదయాన్నే అల్పాహారాన్ని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండీ షఫీనాయక్ ఏర్పాటు చేశాడు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలల పాటు ఎటువంటి గేట్ రుసుము ఉండదని వ్యాపారులకు అలాగే వచ్చినటువంటి వ్యాపారులక ప్రతి మంగళవారంఅల్పాహారాన్నిఅందిస్తామని తెలియజేశాడు చుట్టుపక్కల ఉన్న రైతులు వ్యాపారులు ఈ సంతన సద్వినియోగం చేసుకోవాలని సూచించాడు
ఈ కార్యక్రమంలో మల్లీ నాయుడు, మహమ్మద్, వీరభద్ర నాయుడు, రాజేష్, రమణ, రైతులు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు

# తుఫాను సహాయక చర్యలపై ఎమ్మెల్యే సమీక్షించారు .





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 28**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల లో మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల స్థాయి అధికారులతో తుఫాను ప్రభావం పై ముందస్తు చర్యలు తదానంతర చర్యలపై స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వ ప్రజా ప్రతినిధులమైన మన అందరిపై బాధ్యత ఉందని ఆయన అన్నారు. ఎక్కడ అలసత్వం వహించొద్దని పునరవాసి కేంద్రాలు లో ఉన్న ప్రజలకు అవసరమైన ఆహారాన్ని దేవస్థానం వారు ఏర్పాటు చేస్తున్నారని ఆహారాన్ని పునరావాస కేంద్రంలో అందరికీ అందజేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాలలో ఉన్న ప్రజలకు త్రాగునీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రజలకు ధైర్యం తెలియజేయాలని అనుకోని విపత్తుని ఎదుర్కోవడానికి యంత్రాంగం అంతా సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు .
ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ముక్కంటి,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ, గోపాలపురం ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మారాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మొగతడకల శ్రీనివాస రావు,మండల స్థాయి అన్ని విభాగాల అధికారులు, ఎస్సై సుధీర్ స్థానిక కూటమి నాయకులు తదితరులున్నారు .

sPublished by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram